నేటినిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 20-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 40 పేజీలు:6 వెల: రూ.1/-

మహిళా రిజర్వేషన్ బిల్లుకు.. నారీ శక్తి వందన్ నామకరణం

-బిల్లు ద్వారా లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం కోటా.
-రాజ్యసభ లేదా శాసనమండలి మండలికి ఈ బిల్లు వర్తించదు
-ఎస్సీ, ఎస్టీ మహిళలకు మూడవ వంత సీట్లను రిజర్వ్
-ఒక సీటు కోసం ఇద్దరు మహిళా ఎంపీలు పోటీపడకూడదు
-ఓబీసీ క్యాటగిరీలో మహిళలకు రిజర్వేషన్ లేదు
- నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ తర్వాత రిజర్వేషన్లు కేటాయింపు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో.. మహిళా రిజర్వేషన్ బిల్లు ను ఇవాళ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. లోక్‌సభతో పాటు రాష్ట్ర అసెంబ్లీల్లోనూ మహిళలకు ఈ బిల్లు ద్వారా 33 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. సోమవారమే ఈ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ క్లియరెన్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. లోక్‌సభలో మంత్రి అర్జున్ రామ్‌మేఘవాల్ బిల్లును ప్రవేశపెట్టారు. ఇంతకీ ఈ బిల్లులో ఏముందో తెలుసుకుందాం. మహిళా రిజర్వేషన్ బిల్లుకు.. నారీ శక్తి వందన్ అని నామకరణం చేశారు.

బిల్లులో కీలకాంశాలు..

బిల్లు ద్వారా లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం కోటా. రాజ్యసభ లేదా శాసనమండలి మండలికి ఈ బిల్లు వర్తించదు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు మూడవ వంత సీట్లను రిజర్వ్ చేశారు. ఒక సీటు కోసం ఇద్దరు మహిళా ఎంపీలు పోటీపడకూడదు. ఓబీసీ క్యాటగిరీలో మహిళలకు రిజర్వేషన్ లేదు. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ తర్వాత రిజర్వేషన్లు కేటాయించనున్నారు. లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళా రిజర్వ్ సీట్లకు రొటేషన్ పద్ధతి కల్పించారు. విధాన రూపకల్పనలో మహిళల పాత్రను పెంచేందుకే ఈ బిల్లును తీసుకువచ్చారు. గత 27 ఏళ్ల నుంచి మహిళా బిల్లు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

2029 నాటికి మహిళా రిజర్వేషన్ బిల్లు అములోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. జనాభా లెక్కల అనంతరం, అంటే 2027లో నియోజకవర్గాల పునర్ విభజన ఉంటుంది. 2021 జరగాల్సిన జనాభా లెక్కలను కోవిడ్ వల్ల పెండింగ్‌లో పెట్టిన విషయం తెలిసిందే. చట్టంగా మారిన తర్వాత ఆ బిల్లు సుమారు 15 ఏళ్ల పాటు అమలులో ఉంటుంది. ఆ టర్మ్‌ను కావాలంటే కొనసాగించే అవకాశం ఉంటుంది. ప్రతిసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగిన తర్వాత.. మహిళలకు కేటాయించిన సీట్లను రొటేషన్ పద్ధతిలో మార్చుతారు. ఓబీసీకు రిజర్వేషన్ కల్పించకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీలు మహిళా బిల్లును అందుకే వ్యతిరేకిస్తున్నాయి. 2010లో మన్మోహన్ సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లు ముసాయిదాను తీసుకువచ్చింది. కొత్త బిల్లు దాదాపు ఆ బిల్లుకు సమానంగా ఉంది. ఆంగ్లో ఇండియన్ కమ్యూనిటీలకు కోటా కల్పించే సవరణలను కొత్త బిల్లులో ఎత్తివేశారు. ఆర్టికల్ 239ఏ, 330ఏ, 332ఏ ప్రకారం మహిళలకు రిజర్వ్ సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 14 శాతం మహిళలు మాత్రమే పార్లమెంట్, అసెంబ్లీల్లో ఉన్నారు. ప్రపంచం సగటుతో పోలిస్తే ఇది చాలా తక్కువ.

అన్నివర్గాల ప్రజల సంప్రదాయాలను గౌరవిస్తున్న ప్రభుత్వం.. మంత్రి తలసాని

హైదరాబాద్, సెప్టెంబర్ 19:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు ఏర్పాట్లు చేస్తూ అన్నివర్గాల ప్రజల ఆచారాలు సంప్రదాయాలను గౌరవిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రోజున గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై నెక్లెస్ రోడ్ లోనిపీపుల్ ప్లాజాలో ఎమ్మెల్యే దానం నాగేందర్, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ కమిషనర్, అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, ఇవిడిమ్ చంద్రకాంత్ రెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ఈసారి జిహెచ్ఎంసి పరిధిలో ప్రతి గల్లీలో ప్రతి అపార్ట్ మెంట్ లో విగ్రహాలు పెట్టడం జరిగిందని, ప్రతి సంవత్సరం కంటే 25శాతం ఎక్కువ విగ్రహాలు ప్రతిష్టించారని, దానికి తగినట్లుగా నిమజ్జన ఏర్పాట్లు చేయాలని మంత్రి అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాటు జరగకుండా విజయవంతం చేయాలన్నారు.

ఇది సాంప్రదాయకమైన పద్ధతి అని భారతదేశం మొత్తంలో హైదరాబాదులోనే బ్రహ్మాండంగా భారీ ఎత్తున నిమజ్జన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. నిమజ్జనం కోసం ఎన్ని క్రేన్లు కావాలన్నా ఏర్పాట్లు చేస్తామని, ఒత్తిడి లేకుండా చాలాచోట్ల బేబీ పాండ్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందుగానే ఏ రూట్ లో వచ్చి ఏ ప్రదేశంలో నిమజ్జనం చేయాలన్న విషయం తెలియజేయడం జరిగిందన్నారు. బార్ కేడింగ్ లైటింగ్, జనరేటర్లు, అన్నియు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలు నిర్వహించబడతాయని, వారికి కావలసిన అదనపు బలగాలను ఇతర జిల్లాల నుండి తెప్పించుకొని విధులు పకడ్బందీగా నిర్వహిస్తారన్నారు. ఈసారి సుమారు 90వేల విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు, దానికి తగ్గట్లు నెక్లెస్ రోడ్డు ట్యాంక్ బండ్ మీద క్రేన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకప్పుడు పూణే ముంబైలోనే ఉండేదని నేడు వాటికి మించి హైదరాబాదులో కూడా ఘనంగా జరుగుతున్నట్లు, ఈనెల 28న గణేష్ నిమజ్జనం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల, జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో త్వరలో జాతీయ స్థాయి క్రీడలు- మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 19:మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్స్ ఆవరణలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియంలో త్వరలో జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయబోతున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డా వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని స్టేడియం గ్రౌండ్స్ లో అంతర్జాతీయ స్థాయి వసతులతో నిర్మించిన ఇండోర్ స్టేడియం పనులను ఇవాళ మంత్రి పరిశీలించారు. ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. వాలీబాల్ అకాడమి కోసం క్రీడాకారులకు అవసరమైన హాస్టల్ సౌకర్యాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ ట్రాక్ పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. క్రీడాకారుల స్వర్గధామంగా మహబూబ్ నగర్ ను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కమిషనర్ ప్రదీప్ కుమార్, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

లోక్‌సభ ఎన్నికల ముందు మహిళలను వంచించేందుకే మహిళా రిజర్వేషన్ బిల్లు : భగ్గుమన్న విపక్షాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై విపక్షాలు ప్రభుత్వ తీరును తప్పుపట్టాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు మహిళా ఓటర్లను వంచించేందుకే ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టిందని ఆప్ నేత అతిషి దుయ్యబట్టారు. మరోవైపు ప్రతిపాదిత బిల్లుతో ఇప్పట్లో మహిళలు లబ్ధి పొందే అవకాశం లేదని కాంగ్రెస్ పెదవివిరిచింది. మహిళా బిల్లును రాజకీయ పార్టీలు స్వాగతించినా నియోజకవర్గాల పునర్విభజన, జనగణనతో దీన్ని ముడిపెట్టడం పట్ల పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

2026లో చేపట్టే తదుపరి పునర్విభజన ప్రక్రియ ముగిసిన అనంతరం ఈ బిల్లు అమల్లోకి రానుంది. ఈ బిల్లును ఇవాళ ప్రవేశపెట్టినా మహిళలకు ఇప్పట్లో కలిగే ప్రయోజనం శూన్యమని కాంగ్రెస్ పేర్కొంది. అసలు జనగణన ఎప్పుడు జరుగుతుందనే దానిపై ఎలాంటి సమాచారం లేదని, ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ మరో తాయిలం విసిరారని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది.

మహిళా బిల్లుకు ఆప్ మద్దతుపై అడిగిన ప్రశ్నకు ఆ పార్టీ నేత అతిషి బదులిస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు వర్తిస్తాయా లేదా అనేది కీలకమని, అది సాధ్యం కాకుంటే ఈ బిల్లు మహిళలను వంచించేందుకేనని దుయ్యబట్టారు. అసలు ఈ బిల్లులో జనగణన, నియోజకవర్గాల పునర్విభజేన క్లాజ్‌లను చేర్చాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను వర్తింపచేసేలా బిల్లులో అవసరమైన మార్పులు చేయాలని ఆప్ డిమాండ్ చేస్తోందని అన్నారు.

బీసీల మహిళలకు స్థానం లేని మహిళా బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం బీసీ - మహిళలకు సబ్ కోట పెట్టాల్సిందే

-పార్లమెంటులో మహిళా బిల్లును రాజకీయ పక్షాలు అడ్డుకోవాలి
- బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని 20 న దేశ వ్యాప్తంగా నిరసనలు ధర్నాలు ర్యాలీలు
-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ ; దేశ వ్యాప్తంగ బీసీలను రాజకీయంగా అణచివేయాడానికి మోది ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో బాగాంగానే బీసీలకు ప్రాతినిధ్యం లేని మహిళ బిల్లను బలవంతంగా తీసుకవస్తుందని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు మహిళా బిల్లు పేరుతో ప్రస్తుత నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణిచివేస్తుందని, గత పది సంవత్సరాలుగా బీసీలకు వ్యతిరేకంగా బిజేపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారునేడు హైదరభాద్ లోని బషీర్ భాగ్ ప్రేస్ క్లభ్ లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కులగనణ, పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని దేశమంతా ఉద్యమిస్తుంటే ఇవేమీ పట్టించుకోకుండా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బీసీలను రాజకీయంగా అలగదొక్కడానికి మహిళా బిల్లు పేరుతో కొత్త డ్రామాలాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు పేరుకే మహిళా బిల్లు అని మహిళా బిల్లు చాటున అగ్రవర్ణాల పెత్తనమే మల్లి చట్టసభలలో వస్తుందని ఆయన అన్నారు స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన చోట కుటుంబ వారసత్వ రాజకీయాలు, వాళ్ళ భర్తలు, కుటుంబ సభ్యులే రాజకీయంగా అధికారంతో చలామణి అవుతున్నారని ఆయన ఆరోపించారు పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టకుండా బీసీ మహిళలకు సబ్ కోట కల్పించకుండా బీసీలను మరొకసారి రాజకీయంగా అణిచి వేయడానికి తీసుకు వస్తున్న మహిళా బిల్లు నివసిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు, నిరసనలు ఎక్కడికక్కడ చేపట్టి బీసీలు తమ నిరసనను తెలియజేస్తామని ఆయన తెలిపారు ,మహిళా బిల్లు నాగణతే అంటున్న టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కవిత, బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని ఎందుకు నిలదీయడం లేదని ఆయన ప్రశ్నించారు

నేటి కందం- నేటికి అందం

కం॥ పోటీలలోన పాల్గొని
పేటల పొందంగ విశ్వపతి బిరుదులు
నాటలనీ నోళ్ళ పలుకు నీ
పాటి పపోడ్పుకి ఆ బాలు పూలింపు పవెనో!!

(సెప్టెంబర్ 20 అంతర్జాతీయ విశ్వవిద్యాలయ ఆటల దినోత్సవం...)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

భూమికి ఆదిత్య-ఎల్1 గుడ్‌బై.. సూర్యుని దిశగా ప్రయాణం

బెంగళూరు సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్బి)': సూర్యుడి రహస్యాలను శోధించేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చేపట్టిన మిషన్ ఆదిత్య-ఎల్1 ప్రయోగంలో మరో కీలక ఘట్టం చోటుచేసుకున్నది. భూమికి గుడ్‌బై చెప్పిన ఆదిత్య-ఎల్1 సూర్యుని దిశగా ప్రయాణం ప్రారంభించింది. సోమవారం తెల్లవారుజామున 2 గంటలకు ఆదిత్య-ఎల్1 ఉపగ్రహ కక్ష్యను పెంచి ఆదిత్యుని దిశగా ట్రాన్స్ లగ్రేంజియన్ పాయింట్-1) దిశలో విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో ఇస్రో పోస్ట్ చేసింది. భూమికి సుమారు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ట్రాన్స్-లగ్రేంజియన్ పాయింట్‌లో ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ప్రస్తుతం వాహక నౌక లగ్రాంజ్ పాయింట్-1 దిశగా (దూసుకెళ్తున్నది. ఉపగ్రహ భూకక్ష్యను ఇప్పటికే నాలుగుసార్లు పెంచిన విషయం తెలిసిందే. 110 రోజుల ప్రయాణం అనంతరం ఆదిత్య-ఎల్1ను మరొక విన్యాసంతో ఎల్-1 చుట్టూ ఉన్న కక్ష్యలోకి శాస్త్రవేత్తలు ప్రవేశపెడతారు. కాగా, ఇప్పటి వరకు ఐదు లగ్రాంజ్ పాయింట్లను గుర్తించారు. వీటిల్లో ఆదిత్య ఎల్1 తొలి లగ్రాంజ్ పాయింట్‌కు వెళ్తున్నది. ఇది భూమితోపాటు సూర్యుడి చుట్టూ ఆవరించి ఉంటుంది. కాబట్టి ఆదిత్యుడి పరిశీలనకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇక్కడి నుంచి ఉపగ్రహాలు నిరంతరం సూర్యుడిని పరిశీలించడానికి వీలుంటుంది. ఈ కేంద్రం నుంచే ఆదిత్య ఎల్1 సూర్యుడిపై అధ్యయనాలు చేస్తుంది. ఈ నెల 2 ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని పీఎస్ఎల్‌వీ-సీ57 రాకెట్ (ఖూఒఎ-అ57) ద్వార ఇస్రో విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. మరుసటి రోజే మొదటి కక్ష్య పెంపు ప్రక్రియను చేపట్టిన విషయం తెలిసిందే. భారత్ తరపున సూర్యుడి అధ్యయనం చేసే ఇస్రో తొలి మిషన్ ఇదే కావడం విశేషం.

పాలమూరు ఊహించని స్థాయిలో అన్నిరంగాల్లో అభివృద్ధి- మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 19: పాలమూరి ఊహించని స్థాయిలో అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ వాసులకు వినాయక చవితి సందర్భంగా సీఎం కేసీఆర్ శుభవార్త అందించారన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ క్యాంపస్ ఏర్పాటుకు సంబంధించి త్వరలో జీవో వస్తుందని ఇవాళ ప్రగతిభవన్ లో వినాయక పూజ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారని ఆయన అన్నారు. పండుగ పూట మనకు ఇది పెద్ద శుభవార్త అని అన్నారు.

మహబూబ్ నగర్ పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ? మహబూబ్ నగర్ ఊహించని స్థాయిలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఇప్పుడు జేఎన్టీయూ మహబూబ్ నగర్ క్యాంపస్ ఏర్పాటుతో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య స్థానిక యువతకు లభిస్తుందన్నారు. శనివారం సీఎం కేసీఆర్ ప్రారంభించిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా రెండు పెద్ద కాలువలు జిల్లా కేంద్రం గుండా వెళతాయన్నారు. నదిలాంటి కాలువలు ఒకటి ధర్మాపూర్ వద్ద, మరొకటి పాలకొండ వద్ద హైవేల మీదుగా వెళ్తాయన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద మోటార్లతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ఉమ్మడి జిల్లా కరువును పారదోలుతోందని తెలిపారు.

ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు, ఐలాండ్, శిల్పారామం, కేసీఆర్ అర్బన్ ఎకో పార్కు, మొదలైనవి మహబూబ్ నగర్ కు మనిహారంగా మారాయన్నారు. మన్యంకొండ రోప్ వే పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. మల్టీ ప్లెక్స్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఫుడ్ పార్క్, ఐటీ కారిడార్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు. శాంతిభద్రతలు ఇక్కడ ఎంతో బాగున్నాయని, అందుకే పరిశ్రమలు, సాఫ్ట్ వేర్ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ రామ్ నగర్ వార్డు అధ్యక్షుడు శరత్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

మోదీ మనసు నిండా విషం.. మళ్లీ అధికారంలోకి రాలేమనే మహిళా బిల్లును ముందుకు తెచ్చారు: మండలి చైర్మన్ గుత్తా

నల్గొండ, సెప్టెంబర్ 19:ప్రధాని మోదీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ తెలంగాణపై విషం చిమ్మారని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విమర్శించారు. గుజరాత్‌లో రక్తపుటేరులు పారిన సంఘటనలు ఇంకా మోదీ మరచిపోనట్లు లేదని, అవే ఇప్పటికీ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2003లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావుతో కలిసి నల్లగొండలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.

బీజేపీ చేసిన అన్యాయాలు అక్రమాలు అన్నీ ఇన్నీ కావన్నారు. ఆంధ్ర పాలకుల ఒత్తిళ్లకు లొంగి 1969లో తెలంగాణ ఇవ్వలేదని, ఉద్యమ నాయకుడు కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో దిగివచ్చిన కేంద్రం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని చెప్పారు. ప్రజల ఒత్తిడి మేరకు తెలంగాణ ఏర్పాటు అయిందని స్పష్టం చేశారు. మోదీ మనసు నిండా విషం ఉందని, ప్రధాని మాట్లాడే దాంట్లో అర్థం లేదని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టేలా హామీలు ఇస్తున్నదని చెప్పారు. గ్యారంటీ హామీలన్నీ ఉత్తివేనని, ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏం చేయాలన్నా సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని, అది తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు.

కాంగ్రెస్ చెప్పేవన్నీ బోగస్ అని, ఆ హామీలు ఆచరణలో సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓ విజన్ లేదని, వారికి అధికారం దాహమే ఉందని విమర్శించారు. గ్యారంటీ హామీల్లో రూ.2 లక్షల రుణమాఫీని ఎందుకు మర్చిపోయారని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని సూచించారు.

తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే పారిపోయిన వ్యక్తి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడమే ఆ పార్టీ పని అన్నారు. పువ్వు గుర్తు పార్టీ పతనం ప్రారంభమైందని చెప్పారు. అందుకే మళ్లీ మహిళ రిజర్వేషన్ బిల్లు అంటూ హడావిడి చేస్తున్నారని చెప్పారు.

బుడగ జంగాలను గుర్తించింది సీఎం కేసీఆరే : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 19: బుడగ జంగాలను గుర్తించింది సీఎం కేసీఆరే అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుడగ జంగాలు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలని, మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని హైదరాబాద్‌లో బుడగ జంగాల చైతన్య వేదిక రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన బుడగ జంగాలను గుర్తించింది సీఎం కేసీఆరే అని, మనమంతా ఆయనకు రుణపడి ఉండాలని అన్నారు. అందరూ మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని మంత్రి పిలుపునిచ్చారు. మీకు ఏ కష్టం వచ్చినా మేము ఉన్నామని, మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత మాదేనని ఎర్రబెల్లి మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్, బుడగ జంగాల సంఘాల ప్రతినిధులు, నాయకులు, వాళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'నీటి ఒత్తిడి' అంచున ప్రపంచ మానవాళి..!

("వరల్డ్ వాటర్ మానిటరింగ్ డే" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా కేప్ టౌన్ నుంచి చెన్నై వరకు నగర ప్రజలు, గ్రామీణ భారతం, నగర మురికవాడలు తీవ్ర నీటి ఒత్తిడి(వాటర్ స్ట్రెస్)కి లోనవుతుండడం భవిష్యత్తు హెచ్చరికగా తీసుకోవాలని జల నిపుణులు సూచిస్తున్నారు. నీటి ఎద్దడితో ప్రజారోగ్యం, జీవనశైలి, వర్తక వ్యాపారాలు ప్రభావితం అవుతాయని గమనించాలి.

ప్రపంచ దేశాల్లో నీటి కొరత:

ప్రపంచ వనరుల సంస్థ (వరల్డ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్) విడుదల చేసే 'అక్వెడక్ట్ వాటర్ రిస్క్ అట్లాస్' వివరాల ప్రకారం ప్రపంచంలోని 4వ వంతు జనాభా కలిగిన 17 దేశాలు (ఇండియా, పాకిస్థాన్, సౌదీ, తుర్కమెనిస్థాన్, ఖతార్, ఇజ్రాయిల్, లెబనాన్, ఇరాన్, జోర్డాన్, లిబియా, కువైట్, ఇరిత్రియా, యూఏఈ, సాన్ మరీనో, బెహరేన్, ఓమన్ మరియు బోత్సవానా) తీవ్ర నీటి ఒత్తిడికి గురి అవుతున్నాయని, అందులో ఇండియా 13వ ర్యాంకులో ఉందని తెలుస్తున్నది. ఈ 17 దేశాల్లోంచి 12 దేశాలు మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా ప్రాంతాల్లోనే ఉండడం గమనించారు. నీటి కొరత కలిగిన 17 ముఖ్య దేశాలతో పాటు మరో 44 దేశాలు కూడా నేడు నీటి ఎద్దడిని అనుభవిస్తున్నాయి. ప్రపంచ వనరుల సంస్థ 189 దేశాల్లో సర్వే నిర్వహించడం జరిగింది. తీవ్ర నీటి కొరత కలిగిన 17 దేశాల్లో 80 శాతం ఉపరితల, భూగర్భ జలాలు వ్యవసాయం, పరిశ్రమలు, మునిసిపాలిటీల త్రాగు నీటి వినియోగానికి మాత్రమే సరిపోతున్నది. నీటి ఎద్దడితో వాతావరణ ప్రతికూల మార్పులు ఏర్పడి కరువు పరిస్థితులు విషమంగా మారడం జరుగుతుంది. ప్రపంచ నీటి ఒత్తిడి సమస్యకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో భవిష్యత్తులో గొంతులు తడవడం కష్టంగా మారి, ఆహార అభద్రత, వలసలు, జీవవైవిధ్యం దెబ్బతినడం, పలు సంక్షోభాలకు దారి తీయడానికి మరెంతో సమయం పట్టదని అంచనా వేస్తున్నారు. నీటి ఒత్తిడికి ఆధునిక పరిష్కారాలు అన్వేషించని ఎడల ప్రపంచ జనుల సుఖజీవనం కష్టతరం, ఖరీదైనదిగా మారనుంది. ఇప్పటికే లీటర్ నీటికి కనీసం 20/- రూ?లకు పైగా వెచ్చించాల్సిన దుస్థితి వస్తున్నది.

భారతంలో నీటి ఎద్దడి:

ఉత్తర భారతంలో, ముఖ్యంగా ఛండీఘర్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, ఢిల్లీ, యూపీ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటడం, 2019లో చెన్నై నగరం రైళ్ల ద్వారా నీటిని అందించే ప్రయత్నాలు చేయడం మనం ఇంకా మరువలేదు. 1990 - 2014 మధ్య ప్రతి ఏటా భూగర్భ జలాలు 8 సెంటీమీటర్లు లోతుల్లోకి వెళ్ళడం గమనించారు. నీటి ఒత్తిడి పెరిగితే సురక్షిత నీటికి కొరత, అనారోగ్యాలు, వాతావరణంలో ప్రతికూల మార్పులు, ప్రభుత్వ పాలనకు సవాళ్ళు, ఆర్థిక-సామాజిక మందగమనం, వలసదారుల సమస్య, పారిశ్రామిక తిరోగమనం, సాగు నీటి ఎద్దడి లాంటి అవలక్షణాలు కలుగుతాయి. గ్రామీణ భారతంలో భూగర్భ జలాలు తీవ్ర దోపిడికి గురి అవుతుండటంతో పర్యావరణవేత్తలు, భాద్యతగల పౌరులు భయాందోళనలకు లోనవుతున్నారు. విచక్షణారహిత నీటి వినియోగం, కరువులు, వాతావరణ మార్పులతో నీటి డిమాండ్, సప్లైల మధ్య అగాధం పెరుగుతోంది. 71 శాతం వ్యర్థపు నీటిని తిరిగి శుద్ధి చేసి సాగు, భూగర్భజలాలు పెరగడానికి ఉపయోగించడంలో అరబ్ ప్రాంతాలు ముందున్నాయి. నీటి ఒత్తిడి కలిగిన దేశాల జాబితాలో 16వ స్థానంలో ఉన్న ఓమన్ దేశంలో 100 శాతం వ్యర్థ నీటిని శుద్ధి చేయడం, 78 శాతం తిరిగి వాడడం జరుగుతున్నది. కరువులు, వరదలు, నీటి ఒత్తిడి సమస్యలతో భూగర్భ జలాల లభ్యత ఆధారపడి ఉంటాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-6 ప్రకారం 2030 నాటికి సురక్షిత నీరు అందరికీ అందేలా ప్రణాళికలు కూడా వేయడం మనకు తెలుసు.

నీటి కొరత కోరల్లో భారత మహానగరాలు:

ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు, నాసిక్, హైదరాబాద్, జైపూర్, అహ్మదాబాద్, ఇండోర్ లాంటి అనేక భారత మహానగరాలు నేడు తీవ్ర నీటి కొరతతో సతమతం అవుతున్నాయని మనకు విధితమే. సూరత్, గ్వాలియర్, జబల్‌పూర్ లాంటి నగరాల్లో 'రెయిన్ వాటర్ హార్వెస్టింగ్' వ్యవస్థ కలిగి ఉండే గృహాలకు ఇంటి పన్నులో అధిక రాయితీ ఇవ్వబడం జరుగుతున్నది. నీటి ఒత్తిడి సమస్య గంభీరతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 'జల శక్తి మంత్రిత్వశాఖ'ను కూడా ఏర్పాటు చేయడం ముదావహం. దేశంలోని 17.87 కోట్ల గ్రామీణ గృహాల్లో 3.27 గృహాలకు (18 శాతం) మాత్రమే సురక్షిత నల్లా నీరు లభిస్తున్నది. ఢిల్లీలో ప్రతి ఇంటికి నెలకు 20,000 లీటర్ల నీటిని ఉచితంగా, అదనంగా వాడుకున్న నీటికి మాసానికి రూ: 28/- వసూలు చేయడం జరుగుతున్నది. బాత్ టబ్ స్నానానికి ప్రతి సారి 370 లీటర్లు, షవర్ బాత్ స్నానానికి 70 లీటర్ల నీరు అవసరం అవుతుంది.

నీటి ఒత్తిడిని జయించే మార్గాలు:

వర్షపు నీరు, ఉపరితల జలం, భూగర్భ జలాలను ప్రణాళికాబద్ధంగా పరిరక్షించుకుంటూ నీటి ఒత్తిడిని జయించే కృషి చేయాలి. నీటి పరిరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, జీవనశైలిని మార్చు కోవడం, వ్యర్థాల్ని తగ్గిస్తూ నీటిని మితంగా వాడటం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం, రీసైకిల్ చేయడం, ఆధునిక సాగు పద్ధతులను వాడడం, వాటర్‌షెడ్‌ల నిర్మాణాలు చేపట్టడం, నవ్య విధానాలను అన్వేషించడం, బకెట్ మగ్గుతోనే స్నానం చేయడం, కాలుష్యాలను తగ్గించడం, జనాభా నియంత్రణ లాంటి చర్యలతో నీటి ఒత్తిడిని జయించే ప్రయత్నాలు చేయాలి.

జల జగడాలను నివారించలేమా:

ప్రపంచ దేశాల్లో నీటి ఒత్తిడితో మానవ మనుగడ ప్రమాదంలోకి నెట్టబడినపుడు 'నీటి కోసం యుద్ధాలు' జరిగే అవకాశాలు రావచ్చని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సకల జీవరాసుల ఉనికికి ప్రాణ వాయువుతో పాటు నీరు కనీస ప్రాణాధార అవసరాలు అయినాయి. అలాంటి నీటి మూల్యాన్ని గమనిస్తూ, ప్రతి ఒక్కరు నీటి పరిరక్షణ యజ్ఞంతో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించడానికి కంకణబద్ధులు కావాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

వైశ్య యూత్ ఫోర్సు లోగో ఆవిష్కరణ...

హైదరాబాద్, సెప్టెంబర్ 19:వైశ్య జాతి వైభవాన్ని పునరుద్ధరించడంలో, ఉన్నత శిఖరాలకు చేర్చడంలో యువత పాత్ర కీలకమని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. కాచిగూడలోని వైశ్య హాస్టల్ లో వైశ్య యూత్ ఫోర్స్ లోగో ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ వైశ్య యువతను బలోపేతం చేయటంతో పాటు వారి భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేయడమే వైశ్య యూత్ ఫోర్స్ లక్ష్యమని స్పష్టం చేశారు. త్వరలోనే వైశ్య యూత్ ఫోర్స్ ఆవిర్భావ సభ ఏర్పాటు చేయనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలంటి మధు, కాచం సాయి, సముద్రాల నిఖిల్,దివ్వెల వెంకటేశ్వర్లు, కాచం అభిషేక్, తేలుకుంట వైష్ణవి, బున్న నవ్య శ్రీ, చీకటిమల్ల రవళిక , బండారు భార్గవి, వాసా నిఖిల్, భార్గవ్, సాయి వినీత్, బున్న సంతోష్, సాయి కిరణ్ , సుశిల్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెరియార్ రామస్వామి జయంతి వేడుకలు

జడ్చర్ల సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పెరియార్ రామస్వామి నాయకర్ 144 జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల జిల్లా బాదేపల్లి పట్టణం సిగ్నల్ గడ్డ పూలే,అంబేద్కర్ చౌరస్తాలో పెరియార్ చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బురుగుపల్లి కృష్ణ యాదవ్, మాట్లాడు తూ మహిళ హక్కుల రక్షణకోసం, బీసీల ఆత్మగౌరవ నినాదం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప పోరాటయోధుడు పెరియార్ రామస్వామి అని కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.1919నుండి 1925వరకు స్వతంత్ర పోరాటంలో కూడా పాల్గొన్నారని, తదుపరి స్వాతంత్రం కన్నా సమానత్వం ముఖ్యమని అన్ని కులాలకు దేవాలయాల్లో ప్రవేశం ఉండాలని అంటరాని అంతం కావాలని ఆయన నిరంతరం వాదించేవారు. ఈ భారత దేశంలోని ప్రజలందరూ సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నా, సమాన అవకాశాలు పొందాలన్నా బ్రాహ్మణుల ఆధిపత్యం అంతమైతేనే సాధ్యమవుతుందని బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఆయన పోరాటపరితంగానే 1967 నుండి నేటి వరకు తమిళనాడు రాష్ట్రాన్ని అత్యధికంగా బీసీల పాలించారని ఆయన నినదించిన ఆత్మగౌరవాన్ని తమిళనాడులో వెనుకబడ్డ ప్రజలు అనుభవిస్తున్నారని, పెరియార్ భావజాలాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా వ్యాప్తి చేసి బహుజనులు ఐకాన్ చేయాల్సిన ఆవశ్యకత అన్ని ప్రజాసంఘాల నాయకులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లని శేఖర్ యాదవ్, ఫకీర్ జహంగీర్ పాషా,నిరంజన్, రమేష్ బహదూర్, సురభి విజయ్ కుమార్, రామస్వామి, గొడుగు నరసింహులు, సురభి రఘు, రమేష్ చెమ్మార్ గోనెల రాధాకృష్ణ, రాఘవేందర్, ప్రవీణ్ కుమార్ ఆఫీజ్, శివ తదితరులు పాల్గొన్నారు

అట్టహాసంగా జరిగిన "వీక్షణం" సాహితీ గవాక్షం 11వ వార్షికోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 19:సెప్టెంబరు 9/10, 2023 తేదీలలో ఉదయం 10 గం. నించి సాయంత్రం 5 గం. వరకు వీక్షణం 11 వ వార్షికోత్సవాన్ని అంతర్జాలంలోనూ, అమెరికాలోని కాలిఫోర్నియాలో మిల్పిటాస్ నగరంలోని స్వాగత్ హోటల్లోనూ అట్టహాసంగా జరుపుకుంది. ఈ కార్యక్రమాలను వీక్షణం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ రచయిత్రి డా.కె.గీతామాధవి సభకు ఆహ్వానం పలికి ప్రారంభించారు. ముందుగా అంతర్జాల కార్యక్రమంలో శ్రీ మృత్యుంజయుడు తాటిపాముల, శ్రీ గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ వాక్యాలు పలికారు. విశిష్ట అతిథిగా వంగూరి ఫౌండేషన్ అధినేత శ్రీ వంగూరి చిట్టెన్ రాజు విచ్చేసి, ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ రేవూరి అనంత పద్మనాభరావు "తెలుగుసాహిత్య సౌరభం" అనే అంశం మీద, ప్రొ.కొలకలూరి మధుజ్యోతి "ఆధునిక తెలుగు సాహిత్యంలో స్త్రీ చిత్రణ" అనే అంశం మీద వివరణాత్మక ప్రసంగాలు చేసారు. ప్రత్యేక అతిథులుగా యు.కె నించి శ్రీ రాజేష్ తోలేటి, ఫ్రాన్స్ శ్రీ వెంకట కృష్ణ మాదాసు పాల్గొని తమ సందేశాలనందించారు. డా.సంధ్యారాణి కొండబత్తిని కవిసమ్మేళనాన్ని నిర్వహించారు. ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండు, ఫ్రాన్సు దేశాల నుండి కవులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ కవి సమ్మేళనంలో వసీరా, డా.కె.గీత, శ్రీధర్ రెడ్డి బిల్లా, ఉషా శ్రీదేవి శ్రీధర, పిళ్ళా వెంకట రమణమూర్తి, ఆచార్య అయ్యల సోమయాజుల ప్రసాద్, సాదనాల వెంకటస్వామి నాయుడు, డాక్టర్ కందేపి రాణిప్రసాద్, దేవి గాయత్రి, డాక్టర్ ఎం.ఎన్.బృంద, మేడిశెట్టి యోగేశ్వరరావు, అమృతవల్లి అవధానం, మామిళ్ల లోకనాధం, నారోజు వెంకటరమణ, డాక్టర్ మోటూరి నారాయణరావు, ప్రసాంరావు రామాయణం, డాక్టర్ దేవులపల్లి పద్మజ, కె.వి.యస్. గౌరీపతి శాస్త్రి, గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్, దబ్బీరు వెంకట రమణమూర్తి, మన్నె లలిత మొ.న వారు పాల్గొని కవితాగానం చేసారు.

ఇక కాలిఫోర్నియాలోని మిల్పిటాస్ నగరంలో స్వాగత్ హోటల్లో రోజంతా జరిగిన వీక్షణం వార్షికోత్సవాన్ని డా.కె.గీత నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీ మధు బుడమగుంట, శ్రీ చిమటా శ్రీనివాస్, శ్రీ కిరణ్ ప్రభ ప్రసంగాలు చేశారు. శ్రీ వేణు ఆసూరి కవితాసంపుటి "తరంగాలు" పుస్తకావిష్కరణని శ్రీ సుభాష్ పెద్దు నిర్వహించారు.

శ్రీ ఎ.కె. ప్రభాకర్ నిర్వహించిన కథా చర్చలో శ్రీ కె.వి. రమణారావు, శ్రీమతి తురగా జయశ్యామల, డా.కె.గీత, కుమారి అమూల్య, శ్రీ విద్యార్థి మొ.న వారు పాల్గొన్నారు.

శ్రీ వంశీ ప్రఖ్యా నిర్వహణలో జరిగిన కవిసమ్మేళనంలో స్థానిక ప్రముఖ కవులు శ్రీమతి షంషాద్, శ్రీ పిల్లలమర్రి కృష్ణకుమార్, డా.కె.గీత, శ్రీ ఎ.కె. ప్రభాకర్, శ్రీ వేణు ఆసూరి మున్నగువారు పాల్గొన్నారు. ఈ సభల్లో వీక్షణం 11 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికల ఆవిష్కరణలు శ్రీ కిరణ్ ప్రభ, శ్రీమతి కాంతి పాతూరి, డా.కె.గీత చేతుల మీదుగా జరిగాయి. ఎండలో సాహిత్యాభిలాషులు విశేషంగా పాల్గొన్న ఈ వార్షికోత్సవ సందర్భంగా అధ్యక్షులు డా.కె.గీతామాధవి కవులకు, అతిథులకు ప్రశంసాపత్రాల్ని అందజేశారు.

కిందటి ఏడాది నించి ప్రపంచ వ్యాప్తమైన "వీక్షణం" సాహితీ గవాక్షం అమెరికాలోని కాలిఫోర్నియా, బే ఏరియా లోనే కాక, నెలనెలా అంతర్జాతీయ అంతర్జాల సాహిత్య కార్యక్రమాలు జరుపుకుంటూ ప్రవాసాంధ్రుల తెలుగు భాషాభిమానాన్ని, సాహిత్యాభిలాషని ప్రపంచమంతా చాటుతున్నది.

సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే తెలంగాణకు విముక్తి

- కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటాన్ని కూడా వక్రీకరించింది
- కేంద్రహోంమంత్రి అమిత్ షా

హైదరాబాద్, సెప్టెంబర్ 19: కేంద్రం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రహోంమంత్రి అమిత్ షా హాజరయి.. జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్ మెమోరియల్‌లో అమరవీరులకు నివాళులు అర్పించారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేంద్ర బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సశస్త్ర సీమ బల్‌ను వర్చువల్‌గా అమిత్‌షా ప్రారంభించారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల కు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ విమోచనం కోసం పోరాడిన వీరులకు వందనమ న్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. సర్దార్ పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి లభించేది కాదని, సర్దార్ పటేల్, మున్షీ వల్లే నిజాం పాలన అంతమైందని అన్నారు. తెలంగాణ చరిత్రను కొందరు వక్రీకరించారని, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాకే ఆ పొరపాటును సరిచేశారని అమిత్ షా అన్నారు. మోదీ పాలనలో దేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందన్నారు. కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటాన్ని కూడా వక్రీకరించిందని విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాజకీయం చేస్తున్నారని, అలాంటి వారిని ప్రజలు క్షమించరని అమిత్ షా అన్నారు.

కెనడాకు చెందిన సీనియర్ దౌత్యవేత్తను బహిష్కరించిన..భారత్

న్యూఢిల్లీ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : కెనడాకు చెందిన సీనియర్ దౌత్యవేత్తను .. భారత్ బహిష్కరించింది. అయిదు రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇచ్చింది. కెనడాలో ఖలిస్తానీ నేత హర్దీప్ సింగ్ నిజ్జార్ ను హత్య చేయించింది భారత్ అని ప్రధాని ట్రూడో ఆరోపణలను చేసిన విషయం తెలిసిందే.

ఆ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఆ ఆరోపణల నేపథ్యంలో కెనడాకు చెందిన హై కమిషనర్ కెమరూన్ మాకేకు నోటీసులు ఇచ్చారు. దీంతో ఆయన ఇవాళ ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఉన్న విదేశాంగ కార్యాలయాన్ని ఆయన విజిట్ చేశారు. భారత్ నుంచి వెళ్లిపోవాలన్న దౌత్యవేత్త ఎవరన్న దానిపై క్లారిటీ లేదు. ఇండియాకు చెందిన ఏజెంట్లే.. ఖలిస్తానీ నేత హర్దీప్‌ను కెనడా నేతలపై హత్య చేసినట్లు ట్రూడో ఆరోపించారు. దీంతో రెండు దేశాల మధ్య ప్రస్తుతం మాటల యుద్ధం నడుస్తోంది. కెనడాలో ఉన్న భారతీయ దౌత్యవేత్తను కూడా ఆ దేశం వెళ్లిపొమ్మన్నది.

ఐపిసి పంచసూత్రాలు దేశ ప్రగతికి సోపానాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇండియన్ ప్రజా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఆబిడ్స్‌లోని సూర్య లోక్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగాజరిగాయి. ఈ వేడుకలు పంచసూత్రాలు ఐపిసి మైనారిటీ విభాగం జాతీయ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ బిషప్ దాసన్న ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీఈ సందర్భంగాపార్టీ పంచసూత్రాలు కర పత్రాలుపార్టీ నాయకులు కార్యకర్తలు విడుదల చేశారు.

ఈ కార్యక్రమమంలో పార్టి జాతీయ అధ్యక్షులు శ్రీదర్, వాసుదేవ రావు, దయానంద రావు ప్రముఖులు విచ్చేశారు.

ఈ సందర్భం గా రెవరెండ్ డాక్టర్ బిషప్ దాసన్న మాట్లాడుతూ ఐపిసి పంచసూత్రాలు దేశ ప్రగతికి సోపానాలని, రానున్న ఎన్నికల్లో తమపార్టీ పంచసూత్రాలతో ప్రజల్లోకి వెళుతున్నట్లు తెలిపారు .సంపూర్ణ మద్యనిషేదం వాళ్ళ దేశం సుభిక్షంగా ఉంటుందన్నా రు.ప్రజ లందరికి ఉచిత విద్య , వాద్యం, మా త్రు ప్రేమ పరిపాలనను అందిస్తామన్నారు.

అమృత కాల ఉషోదయంలో కొత్త విశ్వాసం.. విజయాలు..సామర్థ్యాలు మనలో ఆత్మవిశ్వాసం నింపుతున్నాయి-ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో ప్రసంగించారు. ఈ ప్రత్యేక సమావేశాలు 2023 సెప్టెంబరు 22వ తేదీవరకూ కొనసాగుతాయి. సభా వ్యవహారాలు త్వరలో కొత్త సౌధంలోకి మారనున్న నేపథ్యంలో భారత 75 ఏళ్ల పార్లమెంటరీ పయనంపై సంస్మరణకు, సింహావలోకనానికి ఈ రోజు ఒక సందర్భంగా కలసివచ్చిందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు పాత భవనం గురించి ప్రస్తావిస్తూ- మనకు స్వాతంత్ర్యం రావడానికి ముందు ఇది 'ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్'గా వ్యవహరించబడేదని ప్రధాని గుర్తుచేశారు.

ఈ భవనం స్థానంలో కొత్త సౌధం నిర్మాణానికి విదేశీ పాలకులే నిర్ణయం తీసుకున్నప్పటికీ, భారతీయులు అంకితభావంతో కఠోర శ్రమ, ధనం, సమయం వెచ్చించి దీన్ని సాకారం చేశారని పేర్కొన్నారు. ఈ 75 ఏళ్ల ప్రజాస్వామ్య ప్రయాణంలో ఈ సభ అందరి సహకారంతో, అందరి సమక్షంలో అత్యుత్తమ రీతిలో సమావేశాలు నిర్వహించి, వినూత్న సంప్రదాయాలు సృష్టించిందని శ్రీ మోదీ అన్నారు. "భారత ప్రజాస్వామ్య పయనంలో మనం కొత్త సౌధంలోకి మారడం ఒక సువర్ణాధ్యాయమే... కానీ, పాత భవనం భవిష్యత్తరానికి స్ఫూర్తినిస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అమృత కాల ఉషోదయంలో కొత్త విశ్వాసం, విజయాలు, సామర్థ్యాలు మనలో ఆత్మవిశ్వాసం నింపుతున్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. అలాగే భారతదేశం, భారతీయులు సాధించిన విజయాల గురించి ప్రపంచం నేడు చర్చించుకోవడాన్ని గుర్తుచేశారు. ఇది మన 75 ఏళ్ల పార్లమెంటు సమష్టి కృషి ఫలితమేనని ఆయన పేర్కొన్నారు.

చంద్రయాన్-3 విజయాన్ని ప్రస్తావిస్తూ? భారతదేశ సామర్థ్యాల్లోని మరో కొత్త కొణాన్ని ఇది ప్రస్ఫుటం చేసిందని శ్రీ మోదీ అన్నారు. ఈ సామర్థ్యం ఆధునికత, శాస్త్రవిజ్ఞానం, సాంకేతికత, మన శాస్త్రవేత్తల ప్రతిభ, 140 కోట్లమంది భారతీయుల శక్తితో ముడిపడిన విజయమని పేర్కొన్నారు. శాస్త్రవేత్తల విజయంపై పార్లమెంటుతోపాటు ప్రజల అభినందనలను ప్రధానమంత్రి సభాముఖంగా తెలిపారు. లోగడ 'అలీన ఉద్యమం' (నామ్) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా దేశం చేసిన కృషిని సభ ఎలా ప్రశంసించిందీ ప్రధానమంత్రి గుర్తుచేశారు. అదేవిధంగా జి-20 అధ్యక్ష బాధ్యత నిర్వహణలో దేశం సాధించిన విజయానికీ గుర్తింపు లభించడంపై కృతజ్ఞతలు తెలిపారు. అయితే, జి-20 విజయం 140 కోట్ల మంది భారతీయులదే తప్ప ఎవరో ఒక వ్యక్తిదో.. ఏదైనా పార్టీదో కాదని స్పష్టం చేశారు. దేశంలోని 60కిపైగా ప్రదేశాల్లో 200కు మించి కార్యక్రమాల నిర్వహణ విజయవంతం కావడం భారత వైవిధ్యం సాధించిన విజయానికి నిదర్శనమని నొక్కిచెప్పారు. అలాగే "భారత్ జి-20 అధ్యక్ష బాధ్యతల సమయాన ఈ కూటమిలో ఆఫ్రికా సవ్యాక్యకు సభ్యత్వం కల్పించడం దేశానికి గర్వకారణం" అని వ్యాఖ్యానించారు.

భారతదేశ సామర్థ్యంపై సందేహాలు లేవనెత్తే కొన్ని శక్తుల ధోరణికి భిన్నంగా జి-20 శిఖరాగ్ర సదస్సు తీర్మానంపై ఏకాభిప్రాయం సాధించడం సహా భవిష్యత్ ప్రణాళిక కూడా సిద్ధం కావడాన్ని ప్రధాని ఉదాహరించారు. జి-20 అధ్యక్షత నవంబరు ఆఖరు దాకా కొనసాగనున్నదని గుర్తుచేస్తూ, ఈ సమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని దేశం భావిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో పి-20 (పార్లమెంటరీ 20) శిఖరాగ్ర సదస్సు నిర్వహించాలన్న సభాపతి ప్రతిపాదనకు ఆయన మద్దతు తెలిపారు. ఇక "విశ్వ మిత్రుడు'గా భారత్ తనదైన స్థానాన్ని ఏర్పరచుకోవడం, తదనుగుణంగా యావత్ ప్రపంచం భారత్‌లో తమ స్నేహితుడిని చూడటం అందరికీ గర్వకారణం. వేదాల నుంచి వివేకానందుని దాకా లభించిన మన 'సంస్కారాలే' దీనికి కారణం. అలాగే 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' మంత్రం ప్రపంచం మనతో నడిపించేలా మనల్ని ఏకం చేస్తోంది" అని వివరించారు.

పాత పార్లమెంటు భవనానికి వీడ్కోలు పలికే ఉద్వేగ క్షణాన్ని ఓ కుటుంబం కొత్త ఇంటికి మారడంతో ప్రధానమంత్రి పోల్చారు. ఇన్నేళ్లుగా సమావేశాల్లో ప్రతిఫలించిన వివిధ రకాల మనోభావాలకు ఈ సభ సాక్షిగా నిలిచిందని, ఇక్కడి జ్ఞాపకాలు సభా సభ్యులందరికీ సంక్రమించిన వారసత్వమని అన్నారు. "దీని వైభవం, కీర్తి కూడా మనకే చెందుతాయి" అన్నారు. ఈ పార్లమెంటు భవనం 75 ఏళ్ల చరిత్రలో నవ భారతం నిర్మాణం దిశగా లెక్కలేనన్ని సందర్భాలను దేశం చూసిందన్నారు. ఈ క్రమంలో సామాన్య భారత పౌరులపట్ల గౌరవం వ్యక్తం చేసే అవకాశం లభించిందని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంటు సభ్యుడిగా తాను తొలిసారి సభలో పాదం మోపే ముందు ఈ భవనానికి శిరసాభివందనం చేయడాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. అది తానెన్నడూ ఊహించని ఒక ఉద్వేగభరిత క్షణమన్నారు. "రైల్వే స్టేషన్‌లో జీవనోపాధి వెదుక్కున్న పేద బాలుడు పార్లమెంటు మెట్లెక్కడం భారత ప్రజాస్వామ్యానికిగల శక్తికి నిదర్శనం. ఈ దేశం నాకింత ప్రేమ, గౌరవం, ఆశీర్వాదాలు ఇస్తుందని నేనెన్నడూ ఊహించలేదు" అన్నారు.

పార్లమెంటు ద్వారంపై చెక్కిన ఉపనిషత్ వాక్యాన్ని ఉటంకిస్తూ- ప్రజల కోసం ద్వారాలు తెరచి, వారికి హక్కులు ఎలా దఖలు పరచాలో చూడాలని మన మహర్షులు ప్రబోధించినట్లు ప్రధాని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యానం సరైనదేననడానికి సభలోని ప్రస్తుత, గతకాలపు సభ్యులే సాక్షులని శ్రీ మోదీ అన్నారు. కాలం గడిచేకొద్దీ సభ మరింతగా అందరినీ కలగలుపుకుంటూ వెళ్లాలన్నారు. అదే సమయంలో సమాజంలోని అన్ని వర్గాలకూ సభలో ప్రాతినిధ్యం లభించడం కూర్పులో మార్పును స్పష్టం చేస్తున్నదని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఆ మేరకు "సభలో సార్వజనీన వాతావరణం ప్రజాకాంక్షలను సంపూర్ణంగా ప్రతిబింబిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. సభ గౌరవాన్ని ఇనుమడింప చేయడంలో తమవంతు పాత్ర పోషించిన మహిళా పార్లమెంటేరియన్ల సహకారాన్ని ఆయన ప్రశంసించారు.

పార్లమెంటు ఉభయసభలలో 7,500 మంది ప్రజా ప్రతినిధులు తమ సేవలందించగా వారిలో సుమారు 600 మంది మహిళలున్నారని ప్రధాని రేఖామాత్రంగా వివరించారు. వీరిలో శ్రీ ఇంద్రజిత్ గుప్తా దాదాపు 43 సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారని, అలాగే శ్రీ షఫీక్-ఉర్ రెహ్మాన్ 93 ఏళ్ల వయసులోనూ ప్రాతినిధ్యం వహించారని గుర్తుచేశారు. ఇక శ్రీమతి చంద్రాణి మూర్మ 25 ఏళ్ల చిన్న వయసులో సభకు ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

-పలు బిసి మహిళా సంఘాలు డిమాండ్

-తమ పోరాటానికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్సి కవిత నిలువడం హర్షణీయం

-కాంగ్రెస్ పార్టీ తమకు మద్దతు మహిళా బిల్లు కోసం డిమాండ్ ను స్వాగతిస్తున్నం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సోమవారం నుండి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని పలు బిసి మహిళా సంఘాలు డిమాండ్ చేసాయి. ఆదివారం బిసి భవన్ లో మీడియా సమావేశం లో బిసి మహిళా సంఘం జాతీయ కన్వీనర్ రమాదేవి,బిసి మహిళా ఐక్యవేదిక తెలంగాణా రాష్ట్ర అధ్యక్షురాలు ఏ.పుష్ప లతా,బిసి సంక్షేమ సంగం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి కటుకురి లక్ష్మి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు లతా సింగ్, గీత లతో కలిసి మాట్లాడారు. ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కేంద్రాన్ని కోరారు. 989లో పంచాయితీలు, మున్సిపాల్టీల్లో మూడింట ఓ వంతు స్థానాలను మహిళలకు కేటాయిస్తూ తొలిసారిగా అప్పటిప్రధాని రాజీవ్ గాంధీ రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టారని వారు గుర్తుచేశారు. ఆ బిల్లు అప్పట్లో లోక్‌సభలో ఆమోదం పొంది రాజ్యసభలో వీగిపోయిందని అన్నారు. ఆపై 1993లో పీవీ నరసింహారావు హయాంలో ఈ బిల్లు ఆమోదం పొంది చట్టంగా మారిందని చెప్పారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2010 మార్చి 9న మన్మోహన్ సింగ్ నేతృత్వంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించగా లోక్‌సభలో అడ్డంకులు ఎదురయ్యాయని రమాదేవి పేర్కొన్నారు. మహిళా బిల్లుకు ఇప్పటివరకూ మోక్షం కలగలేదని, లోక్‌సభలోనూ ఈ బిల్లును ఆమోదించాలని బిసి మహిళా సంఘం గత 15 సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్న విషయాని ఆమె గుర్తు చేసారు. మహిళా బిల్లు కు బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంఎల్సి కవిత తమ పోరాటానికి మద్దతుగా ముందుకు రావడం హర్షణీయమన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కుడా తమకు మద్దతుగా మహిళా బిల్లు కోసం డిమాండ్ చేయడాన్ని వారు స్వాగతించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని వారు మోదీ సర్కార్‌ను రమాదేవి. పుష్పాలత, లతా, లతా సింగ్ ,గీత లు డిమాండ్ చేశారు.

మహిళల ఆరోగ్య భద్రతకే రుతు ప్రేమ-విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట సెప్టెంబర్ 19(ఎక్స్ ప్రెస్ న్యూస్); : సూర్యాపేటను పచ్చదనంతో కూడిన ఆరోగ్యవంతమైన పట్టణంగా మారుస్తామని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. మహిళల ఆరోగ్య భద్రతకే రుతు ప్రేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఆదివారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బెంగళూరుకు చెందిన పర్యావరణవేత్త డాక్టర్ శాంతి ఆధ్వర్యంలో రుతుప్రేమపై మహిళలకు అవగాహన సదస్సు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలంతా ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో రుతుప్రేమ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.సూర్యాపేట మహిళలు స్వచ్ఛ సూర్యాపేట కోసం చేపట్టిన పవిత్రమైన యజ్ఞానంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మహిళలు రుతుస్రావ సమయంలో రసాయనిక ప్యాడ్స్ వాడటం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని, దీని కోసమే డాక్టర్ శాంతి ద్వారా జిల్లాలో రుతు ప్రేమ అవగాహన సదస్సులు జరిపి మహిళలందరూ ప్యాడ్స్ బదులుగా కప్స్ వాడే విధంగా జిల్లా యంత్రాంగం సహాయంతో మహిళలకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఈరోజు సూర్యాపేటలోని మహిళా ప్రజా ప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లకు అలాగే సూర్యాపేట పట్టణంలోని మహిళా డాక్టర్లను కూడా ఈ అవగాహన సదస్సుకు పిలిచినట్లు మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఆసరాగా ఉంటుందని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పల్లె దవఖానాలు, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని చెప్పారు.అలాగే ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పరిచి మహిళల కోసం ప్రత్యేకంగా ప్రతి మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్ ప్రియాంక, జెడ్పీ చైర్ పర్సన్ దీపికా యుగంధర్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ అన్నపూర్ణ శ్రీనివాస్, పెన్పాడు జడ్పీటీసీ మామిడి అనిత, చివ్వెంల ఎంపీపీ కుమారి, జడ్పీటీసీ జీడి భిక్షం,డీడబ్ల్యూవో జ్యోతి పద్మ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శారద, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాదీ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు 3 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసిన ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'లోకల్ ఫర్ వోకల్' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' మంత్రం మేరకు ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి), సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ మూడు వేర్వేరు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. తద్వారా స్వతంత్ర భారతదేశంలోని అమృతకలలో ఈ రోజు ఇక్కడ 'న్యూ ఇండియా యొక్క ఆధునిక ఖాదీ'కి శ్రీకారం చుట్టింది.

ఖాదీ ఉ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ సమక్షంలో ప్రసార భారతి, ఎన్‌బిసిసి (ఇండియా) లిమిటెడ్ మరియు డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌తో ఈ ఒప్పందాలు జరిగాయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ విజన్‌కు అనుగుణంగా ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్‌ను ఆధునీకరించడం మరియు యువతలో దాని ఉత్పత్తులను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడం ఈ అవగాహన ఒప్పందాల లక్ష్యం. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద లబ్దిదారులకు రూ.150 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీని శ్రీ కుమార్ పంపిణీ చేశారు.

ప్రసార భారతితో కుదుర్చుకున్న ఎంఓయూ ప్రకారం త్వరలో డిడి న్యూస్ మరియు డిడి ఇంటర్నేషనల్ ఛానెల్‌ల యాంకర్లు ఖాదీ దుస్తులలో కనిపిస్తారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఖాదీ ఇప్పుడు గుర్తింపు స్వావలంబన భారతదేశంగా మారిందని శ్రీ కుమార్ పునరుద్ఘాటించారు.ఈ నేపథ్యంలో ప్రసార భారతితో ఈ ఒప్పందం యువతలో ఖాదీని ప్రాచుర్యం పొందడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. దీనితో పాటు ఎన్‌బిసిసి (ఇండియా) లిమిటెడ్ దేశవ్యాప్తంగా ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ కోసం కొత్త ఆధునిక మౌలిక సదుపాయాలను నిర్మిస్తుంది మరియు కెవిఐసిని సరికొత్త సాంకేతికతతో తాజాగా ఉంచడంపై దృష్టి పెట్టడానికి డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌తో కెవిఐసి చేతులు కలిపింది.

ఎంఓయూలపై ప్రసార భారతి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ సంజయ్ ప్రసాద్ మరియు కెవిఐసి పబ్లిసిటీ డైరెక్టర్ శ్రీ సంజీవ్ పోస్వాల్, ఎన్‌బిసిసి(ఇండియా) లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ప్రదీప్ శర్మ, కెవిఐసి ఎస్టేట్ ఉ సర్వీసెస్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రాజన్ బాబు మరియు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ దేబరత్ నాయక్, డిజిటల్ ఇండియా కార్పొరేషన్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీ రాజన్ బాబు ఒప్పందంపై సంతకాలు చేశారు.

డ్యాష్‌బోర్డ్‌తో పాటు ఏటీఆర్ పోర్టల్‌ను కూడా శ్రీ కుమార్ ప్రారంభించారు. కమిషన్ నిర్వహించే పథకాలను పర్యవేక్షించడానికి డ్యాష్‌బోర్డ్ ఛైర్మన్‌కు సహాయం చేస్తుంది మరియు ఏటీఆర్ పోర్టల్ కమిషన్ నిర్ణయంపై తీసుకున్న చర్యలను సమర్థవంతంగా ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది.

ఈ కార్యక్రమంలో కెవిఐసి చైర్మన్ మాట్లాడుతూ..ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గడచిన 9 సంవత్సరాలలో ప్రపంచంలోని ప్రతి వేదికపై భారత జాతీయ వారసత్వ ఖాదీని ప్రచారం చేశారని అన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జి-20 శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ నాయకులకు ఖాదీ బహుమతులను అందించడం ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఖాదీకి గ్లోబల్ బ్రాండింగ్ చేసిన తీరు ఖాదీకి కొత్త ప్రపంచ గుర్తింపు తెచ్చిపెట్టిందని చెప్పారు.

భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ స్వదేశీ ఉద్యమానికి ఖాదీని కీలకమైన ఆయుధంగా చేశారని.. గత 9 సంవత్సరాలలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కూడా అదే ఖాదీని అద్భుతంగా ఉపయోగించారని అన్నారు. పేదరిక నిర్మూలన, హస్తకళాకారుల సాధికారత, ఆహార భద్రత, మహిళా సాధికారత మరియు నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి అత్యంత శక్తివంతమైన, సమర్థవంతమైన మరియు విజయవంతమైన సాధనం మరియు ఆయుధాన్ని సృష్టించిందని చెప్పారు. ప్రధానమంత్రి నాయకత్వంలో గత ఆర్థిక సంవత్సరంలో చరిత్ర సృష్టిస్తూ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తుల వ్యాపారం రూ.1.34 లక్షల కోట్లు దాటగా 9.54 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. కార్యక్రమంలో కెవిఐసి అధికారులతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

త్వరలో ప్రారంభం కాబోయే స్వచ్ఛత ప్రచారం 3.0లో పాల్గొంటున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి విభాగం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:కేంద్ర గ్రామీణాభివృద్ధి ఉ పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ నాయకత్వంలో, రాబోయే స్వచ్ఛత ప్రచారం 3.0లో పాల్గొనడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి విభాగం సిద్ధంగా ఉంది. విభాగంలో, తన అనుబంధ స్వయంప్రతిపత్త కార్యాలయాల్లో పరిశుభ్రతను సంస్థాగతీకరించడానికి, పెండింగ్‌లో ఉన్న పనులను తగ్గించడానికి సిద్ధమవుతోంది. స్వచ్ఛతను సంస్థాగతీకరించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల పెండింగ్‌ను తగ్గించడం వంటి లక్ష్యాలు సాధించడానికి ఈ ఏడాది అక్టోబర్ 2 నుంచి 31 వరకు ప్రత్యేక ప్రచార 3.0ను అమలు చేయడానికి కేంద్ర పరిపాలన సంస్కరణలు ఉ ప్రజా ఫిర్యాదుల విభాగం మార్గదర్శకాలు విడుదల చేసింది. గ్రామీణాభివృద్ధి విభాగం, ప్రత్యేక ప్రచారం 3.0లో భాగంగా ఈ నెల 15న ప్రారంభమైన సన్నాహక దశలో పాల్గొంటోంది.

గ్రామీణాభివృద్ధి విభాగం, తన సచివాలయంతో పాటు తన అనుబంధ స్వయంప్రతిపత్తి కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సూచనలను పరిష్కరించడం,స్వచ్ఛతను పాటించడం కోసం గత ఏడాది అక్టోబర్ 2 నుంచి 31 వరకు జరిగే ప్రత్యేక ప్రచారం 2.0లో కూడా పాల్గొంది. ఈ కార్యక్రమంలో భాగంగా, వీఐపీ సూచనలు, అంతర్-మంత్రిత్వ సంప్రదింపుల (ఐఎంసీ) సూచనలు, రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, పీఎంవో సూచనలు, ప్రజా ఫిర్యాదులు సహా వివిధ పెండింగ్ పనులను సమర్థవంతంగా పరిష్కరించింది. గుర్తించిన దస్త్రాలను సమీక్షించింది. ఈ ప్రచారంలో సాధించిన విజయాలు డీఏఆర్‌పీజీ పోర్టల్‌లోని ప్రత్యేక ప్రచారం 2.0లో కూడా అప్‌లోడ్ చేసింది. ప్రత్యేక ప్రచారం కింద చేసిన ప్రయత్నాలను సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంది, ఇది ప్రచారాన్ని మరింత విస్తృతం చేసింది.

జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదుపై అవగాహన

హన్మకొండ, సెప్టెంబర్ 19: (నేటినిజం ప్రతినిధి): ఓటరు నమోదులో భాగంగా స్వీప్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. సోమవారం ఐడివోసిలో ఓట్ హక్కు నమోదులో భాగంగా జిల్లా స్థాయిలో స్కిట్, పాటల పోటీలు, కవిత్వం పై పోటీలలో పాల్గొన్న చిన్నారులకు కలెక్టర్ బహుమతులను ప్రధానం చేసారు. ఈ నెల 19వ తేదీ ఓటరు నమోదుకు చివరి తేదీ అయినందున జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారాన్ని పలు కార్యక్రమాల ద్వారా నిర్వహిస్తూ ఓటరుగా నమోదు కార్యక్రమాన్ని చెపడుతున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం వారు స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టరోల్ పార్టి సి పేషన్)కార్యక్రమం ద్వారా ప్రజల్లో దాగున్న సృజనాత్మకత. కళాత్మకత విలువల్ని వెలికి తీస్తూ బారతీయ ప్రజాస్వామ్య పునాదుల్ని దృఢం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని తెలిపారు. భావి భారత సమాజానికి యువత ఒక మైలు రాయి యని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఓటు ఆవశ్యకత పై ప్రజలలో చైతన్యం కల్పిస్తున్నని అన్నారు. ఎక్కువగా స్వీప్ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమం, డిఆర్వో వై.వి.గణేష్, డిఇఓ అబ్దుల్ హై, ఎస్వీఈఈపి నోడల్ అధికారి హరిప్రసాద్, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

హోయసల ఆలయాలకు యునెస్కో గుర్తింపు

న్యూ డిల్లీ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలోకి భారత్ లోని మరో చారిత్రక కట్టడం వచ్చి చేరింది. కర్ణాటకలోని బేలూర్, హళేబీడ్, సోమనాథ్‌పురాలోని 'హోయసల' దేవాలయాలను ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలోకి చేర్చినట్లు యునెస్కో తాజాగా వెల్లడించింది. సౌదీ అరేబియాలో జరుగుతోన్న 45వ వరల్డ్ హెరిటేజ్ కమిటీ లో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా, అంతకుముందు రోజు పశ్చిమబెంగాల్‌లోని 'శాంతినికేతన్'ని వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది. దీంతో భారత్ నుంచి ఈ జాబితాలో వారసత్వ గుర్తింపు పొందిన ప్రదేశాల సంఖ్య 42కి చేరింది. హోయసల పవిత్ర ఆలయాలు 2014 ఏప్రిల్ 15 నుంచే యునెస్కో పరిశీలన జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వాటి పరిరక్షణ బాధ్యతలను ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. 13వ శతాబ్దపు వాస్తుశిల్ప కళను కలిగిన హోయసల బేలూర్‌లోని చెన్నకేశ ఆలయం, హళీబేడు లోని హోయసలేశ్వర ఆలయం, సోమనాథపురలోని కేశవ ఆలయం యునెస్కో వారసత్వ ప్రాంతాలుగా గుర్తింపు తెచ్చుకున్నాయి. కాగా, ఇటలీ, స్పెయిన్, జర్మనీ, చైనా, ఫ్రాన్స్ దేశాల తరువాత అత్యధిక యునెస్కో వారసత్వ ప్రాంతాలు కలిగిన ఆరో పెద్ద దేశంగా ఇండియా నిలిచింది.

ఢిల్లీలో కెనడా ప్రతినిధులతో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి కెనడా ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. కెనడాలోని యుకాన్ ప్రీమియర్ రంజ్ పిల్లై అధ్యక్షతన ఈ బృందం భారత్లో పర్యటిస్తోంది. 2023 సెప్టెంబర్ 17 నుండి 20 వరకు ఈ బృందం భారత పర్యటన ఉంటుంది. పర్యటన సందర్భంగా బృందం మంగళవారం ఇక్కడ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషితో సమావేశమైంది. ఈ మంత్రుల స్థాయి సమావేశంలో, మైనింగ్ రంగంలో ముఖ్యంగా కీలకమైన ఖనిజాల మైనింగ్ విషంలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాలు చర్చించాయి. భారతదేశం మరియు కెనడా రెండూ కలిసి, దేశాల మధ్య కీలకమైన ఖనిజాల సరఫరా-గొలుసును బలోపేతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నాయి. యుకాన్ కెనడా యొక్క పశ్చిమ భూభాగం, ఇది ఖనిజ వనరులతో సమృద్ధిగా ఉంది. యుకాన్ యొక్క ప్రధాన ఖనిజ వనరులు సీసం, జింక్, వెండి, బంగారం, ఆస్బెస్టాస్, ఇనుము మరియు రాగి. రంజ్ పిల్లై యుకాన్‌లోని మైనింగ్ మరియు ఖనిజ సంభావ్యత గురించి వివరించాడు, ఇందులో భారతీయ పరిశ్రమకు మద్దతు ఇవ్వడానికి యుకాన్ వనరుల కోసం మార్గాలు ఉన్నాయన్నారు. గనుల మంత్రిత్వ శాఖ కీలకమైన మరియు వ్యూహాత్మక ఖనిజాలను అవుట్‌సోర్స్ చేయడానికి 'కెఏబుల్' అనే సంస్థను ఏర్పాటు చేసిందని శ్రీ ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. ఖనిజ వనరుల రంగంలో సహకారానికి సంబంధించి ఇరువైపుల అధికారులు చర్చించనున్నారు. రంజ్ పిల్లై భారతదేశం నుండి ఒక ప్రతినిధి బృందాన్ని యుకాన్‌కు ఆహ్వానించారు. పెట్టుబడి అవకాశాలను అన్వేషించడం మరియు ఖనిజాల సేకరణ కోసం ప్రతినిధి బృందానికి తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి మార్గం సుగమం చేసింది.

మంచి జరిగిందని నమ్మితేనే ఆదరించండి.. సీఎం జగన్

అమరావతి, సెప్టెంబర్ 19:వైసీపీ పాలనలో ప్రతి ఒక్కరికీ మంచి జరిగిందని భావిస్తేనే వచ్చే ఎన్నికల్లో ఆదరించండని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా లక్కసాగరం వద్ద హంద్రీ నీవా నుంచి 77 చెరువులకు నీరు ఇచ్చే పంప్ హౌస్ ను లక్క సాగరం వద్ద ఆయన ప్రారంభించారు. అనంతరం డోన్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన పార్టీ, ఎల్లోమీడియాలపై సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందే చంద్రబాబు నాయుడు జీవోలు తీసుకువచ్చే వారని అదంతా కేవలం హడావిడి కోసమేనని సీఎం జగన్ విమర్శించారు. రాయలసీమ నీటి కష్టాలు తనకు తెలుసని, కరువు జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాలకు మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందుతుందన్నారు. లక్కసాగరం పంప్‌హౌస్ ద్వారా 77 చెరువులకు నీరు అందుతుందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి చెరవులకు నీటి కేటాయింపు జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదన్నారు. ఎన్నికలకు 4 నెలలకు ముందు చంద్రబాబు జీవోలు, శంకుస్థాపనలు చేశారన్నారు. ప్రాజెక్ట్ కోసం భూమిని కూడా కొనుగోలు చేయలేదని, కేవలం టెంకాయలు కొట్టడానికి ఏదో నామమాత్రంగా 8 ఎకరాలు కొనుగోలు చేశారన్నారు.

తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానన్నారు. అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు తీర్చేందుకు చర్యలు తీసుకున్నానన్నారు. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. హంద్రీనీవాను దివంగత మహానేత వైఎస్సార్ పూర్తి చేశారన్నారు. ఆ మహానేత బిడ్డ హయాంలో ప్రజలకు మంచి జరుగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్ట్‌ల పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. రూ.253 కోట్లతో ప్రాజెక్ట్‌ను పూర్తి చేశామన్నారు. డోన్, పత్తికొండ నియోజకవర్గాలకు మంచి జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్ట్‌లను పట్టించుకోని పరిస్థితి ఉండేది. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ లిఫ్ట్ పనులు చేపట్టామన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను వడివడిగా పూర్తి చేస్తున్నామన్నారు. రెండో టన్నెల్ పూర్తి చేసి అక్టోబర్‌లో ప్రారంభిస్తున్నామన్నారు. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నది తమ ప్రభుత్వమేనన్నారు.

వికలాంగుల సాధికారత శాఖ కార్యదర్శి చేతుల మీదుగా పాద రక్షల యూనిట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:న్యూఢిల్లీలోని ప్రోస్తేటిక్స్ మరియు ఆర్థోటిక్స్ విభాగం, పీ డి యూ ఎన్ ఐ పి పి డి, న్యూఢిల్లీ ఫుట్ కేర్ యూనిట్‌ని ప్రభుత్వ కార్యదర్శి, డి ఈ పీ డబ్ల్యూ డి, ఎం ఎస్ జే ఈ భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ, డి ఈ పీ డబ్ల్యూ డి ఎస్. రాజీవ్ శర్మ ఆగస్టులో ప్రారంభించారు. డా. జితేందర్ శర్మ, పీ డి యూ ఎన్ ఐ పి పి డి డైరెక్టర్, డా. లలిత్ నారాయణ్, డి. డైరెక్టర్, ప్రొస్టెటిక్స్ మరియు ఆర్థోటిక్స్ విభాగాధిపతి శ్రీ జీ. పాండియన్ మరియు పీ ఉ ఒ విభాగం బృందం ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.భారత ప్రభుత్వ కార్యదర్శి, డి ఈ పీ డబ్ల్యూ డి, భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ, డి ఈ పీ డబ్ల్యూ డి మరియు ఇతర ప్రముఖులకు ఫుట్ కేర్ యూనిట్, రోగనిర్ధారణ, తయారీ ప్రక్రియ మరియు వివిధ పాదాల వైకల్యాల చికిత్సతో సహా పరికరాలు మరియు మెటీరియల్స్ మరియు అనుకూలీకరించిన ఇన్సోల్స్‌తో నిర్వహణ గురించి సమాచారాన్ని దశలవారీ విపులంగా వివరించడం జరిగింది.

కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాల విద్య & అక్షరాస్యత విభాగంలో 'పంచ్ ప్రాణ్', 'స్వచ్ఛత' ప్రతిజ్ఞలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాల విద్య ఉ అక్షరాస్యత విభాగం కార్యదర్శి శ్రీ సంజయ్ కుమార్, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే విభాగాధిపతులు, స్వయంప్రతిపత్త సంస్థల అధిపతులు, సీనియర్ అధికారులతో 'పంచ్ ప్రాణ్', 'స్వచ్ఛత' ప్రతిజ్ఞలు చేయించారు.

సమష్టి ప్రయత్నాల ద్వారా భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించాలన్న ప్రధానమంత్రి కలను నిజం చేసేందుకు, పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేసేలా విద్యార్థులను ప్రేరేపించాల్సిన ప్రాముఖ్యతను శ్రీ కుమార్ స్పష్టం చేశారు.

స్వచ్ఛత అభియాన్ 3.0 ప్రాముఖ్యత గురించి కూడా శ్రీ కుమార్ వివరించారు. స్వచ్ఛత అభియాన్ 3.0 ప్రాధాన్యతపై ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని అధికారులకు సూచించారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

అమరావతి, సెప్టెంబర్ 19:విజయవాడలో ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి ఏటా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉత్సవాల ఏర్పాట్లు అమ్మవారి పూజలు విషయాలను మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కర్నాటి రాంబాబు ఈవో భ్రమరాంబలు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ దసరా లో గతంలో ఇంజనీరింగ్ వర్క్ కు 2.5 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. పలు దేవాలయాల నుంచీ సిబ్బంది ని తీసుకొచ్చి దసరా కు వినియోగిస్తాం అన్నారు.పది రోజులకు కాంట్రాక్టు పద్ధతిలో కొంతమంది సిబ్బందిని ఏర్పాటు చేస్తాం అన్నారు

అన్నదాన భవనం కూడా త్వరలో పూర్తి చేస్తాం అని చెప్పారు ఇంద్రకీలాద్రి పై అక్టోబర్ 15 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 15 వ తేదీన ఉత్సవాల తొలిరోజు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమివ్వనున్న దుర్గమ్మ,16 న శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 17 న శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం,18 న శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం లో 19 న శ్రీ మహాచండీ దేవి అలంకారంలో, 20 న శ్రీ సరస్వతీ దేవి అలంకారం (మూలానక్షత్రం) లో దర్శనమిస్తారని అదే రోజు మధ్యాహ్నం 3గంటల నుంచీ 4 గంటల మధ్యలో సీఎం జగన్ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పి

మనిషి సాగించిన విధ్వంసమే 'నిఫా': డాక్టర్ లిల్లీ మేరి

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);నిఫా వైరస్ (ఎన్ఐవి) హడలెత్తిస్తుంది. కేరళలోని కోజికోడ్ జిల్లాను కాటేసిన ఈ ఇన్ఫెక్షన్ దేశాన్ని వనికిస్తుంది. కేరళలో 2018లో 14 మంది ఈ వైరస్ తో చనిపోయారు. 1998లో మలేషియాలోని కంపంగ్ సంఘ్రె' నిఫా' అనే గ్రామంలో మొదటి సారి ఈ వైరస్ బయటపడటంతో ఈ మహమ్మారికి 'నిఫా' అన్న పేరు వాడుకులోకి వచ్చిందని సిద్ధిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు. ఈ వైరస్ కు పందులు కారణమని మొదట్లో భావించారు. అయితే పండ్లు తినే గబ్బిలాల నుంచి పందులు, పిల్లులు ... వాటి ద్వారా మనుషులకు నిఫా వ్యాపించిందని నిర్ధారణ అయింది.

గబ్బిలాల శాంపిల్స్తో మరిన్ని పరీక్షలు

కేరళలోని కోజికోడ్ జిల్లాలో గబ్బిల్లాల రక్తము, సీరం నమోనాలకు నిర్వహించిన పరీక్షల్లో వైరస్ నెగిటివ్ వచ్చింది. ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ కు పంపిన నివేదికలో వైద్య బృందాలు వెల్లడించాయి. ఏడు జాతుల గబ్బిలాలు , రెండు జాతుల పందులు, గొర్రెలు సహా 21 శాంపిల్స్ ను భోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్, పూణేలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీలకు పంపారు. ప్రాథమిక నివేదికలో కచ్చితంగా తెలియకపోయినా కేరళలోని నిఫా వైరస్ వ్యాప్తికి కారణాలను అన్వేషించడానికి మరిన్ని పరీక్షలు ర్వహిస్తామంటున్న వైద్య బృందాలు.

వినాశనానికి దారితీస్తున్న అభివృద్ధి

నిఫా వంటి వైరస్ల వ్యాప్తికి జంతువు లను నిందించి ఉపయోగం లేదు. అభివృద్ధి పేరుతో మనిషి సాగించిన విధ్వంసమే నిఫా వైరస్ రూపంలో ఎదురు తిరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. నిఫా వైరస్ ప్రపంచంలో మొట్టమొదట మలేషియాలో బయటపడింది. ఈ వైరస్ ఇన్ఫెక్షన్లకు కారణమైన గబ్బిలాలు మలేషియా అడవుల్లో శతాబ్దాల పాటు ఉండేవి. సాధారణంగా గబ్బిలాలు జనావాసాల్లోకి రావు. వాటికి ఆహారము లభించినంత కాలం అడవుల్లోనే ఉంటాయి. ఎప్పుడైతే అడవుల నరికివేత మొదలైందో పరిస్థితి మారిపోయింది . మనిషి తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకున్నట్లయింది. గబ్బిలాలకు సంబంధించిన వైరల్ ఇన్ఫెక్షన్ వ్యాపించడానికి మనిషి సృష్టించిన ప్రకృతి విధ్వంసమే కారణం. అడవుల్లో సహజ సిద్ధమైన తమ ఆవాసాలను గబ్బిలాలు ఎప్పుడైతే కోల్పోయాయో, అవి ఒత్తిడికి లోనయ్యాయి. ఆకలితో అలమటించాయి. వాటి వ్యాధి నిరోధక వ్యవస్థ బలహీనమైంది. వాటి శరీరంలో వైరస్ లు అభివృద్ధి చెంది మూత్రము, లాలాజలం రూపంలో వ్యాపించాయి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక వెల్లడించింది.

నీపా వైరస్ లక్షణాలు

అధిక జ్వరము, తలనొప్పి, మగతగా ఉండటం. స్థిరంగా ఉండలేకపోవటం, మానసికంగా గందరగోళం. 10 నుండి 15 రోజులకు ఈ లక్షణాలు కనిపిస్తాయి. తరవాత రోగి స్పృహ కోల్పోయి కోమాలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. చివరకు మెదడువాపుతో రోగి చనిపోతాడు. నిఫా సోకితే సహాయక చికిత్స తప్ప, రోగాన్ని తగ్గించే మందులు కానీ, నివారించే టీకా గాని ఇప్పటిదాకా లేకపోవటం పెద్ద సమస్య. నిపా వైరస్ ను ఎలాంటి వ్యాక్సిన్లు లేవు. ఈ వైరస్ సోకిన వారిలో 75% మంది ప్రాణాలు కోల్పోయారు. 2001లో పశ్చిమబెంగాల్లోని సిలిగురిలో తొలిసారి నిఫా వైరస్ బీభత్సం సృష్టించింది. 65 మందికి ఈ ఇన్ఫెక్షన్స్ సోకితే 45 మంది ప్రాణాలు కోల్పోయారు. 2011లో బంగ్లాదేశ్ లో 56 మందికి నిఫా వైరస్ సోకితే 50 మంది చనిపోయారు.

నిఫా ఎలా వ్యాపిస్తుంది

పండ్లు తినే గబ్బిలాలు, పందులను నుంచి ఇతర జంతువులకి, జంతువుల నుంచి జంతువులకి ద్రవాల ద్వారా, శ్వేదం తదితర ద్రవాల ద్వారా మనుషుల్లోకి వ్యాపిస్తుంది.

ఎలా గుర్తిస్తారు

రక్త పరీక్షలు, వైరస్ ని వేరు చేస్తే పరీక్షించడం, కండరాల్లో వచ్చే మార్పులను గుర్తించడం.

చికిత్స విధానము

ఈ వ్యాధిని అరికట్టడానికి ప్రత్యేకంగా టీకాలు లేవు. రోగుల్ని విడిగా ఉంచి కృత్రిమ పద్ధతిలో శ్వాస అందిస్తూ స్వస్థతకు ప్రయత్నిస్తారు.

గబ్బిలాలు వైరస్లను ఎలా తట్టుకోగలవు

గబ్బిలాల సీరం నుంచి నిఫా వైరస్ వ్యాపిస్తుంది. కానీ శరీరంలో ఎన్నో వ్యాధి కారక వైరస్లు ఉండి కూడా గబ్బిలాలు ఎలా ఆరోగ్యంగా ఉంటాయి అన్న అనుమానం రాకమానదు. పండ్లు తినే గబ్బిలాలలో ఒక జాతి అయిన ఫ్లయింగ్ ఫాక్సులు 50 రకాల వైరస్లు ఉంటాయి. పరిశోధకులు అభిప్రాయం ప్రకారం ఎక్కువ సేపు ఎగరటం వల్ల గబ్బిలాల శరీరంలో ఉష్ణోగ్రత . ఫలితంగా వాటిలో వ్యాధి నిరోధకత మెరుగుపడుతుంది. అలా ఒంట్లో వ్యాధికారక సూక్ష్మజీవులు ఉన్న గబ్బిలాలు ఆరోగ్యంగా ఉండగలుగుతాయి.

తీసుకోవలసిన జాగ్రత్తలు

జంతువులు, పక్షులు కొరికి వదిలేసిన పండ్లు తినకూడదు. గబ్బిలాలు తిరిగే చోట ఆహార పానీయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. నిపా రోగుల దగ్గరికి వెళ్లి వచ్చిన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి. రోగులకు సేవలు అందించేటప్పుడు తప్పనిసరిగా ముఖానికి మాస్కులు, చేతులకు తొడుగులు ధరించాలి.

మహిళలకు రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర కేబినెట్ ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం

-మహిళా బిల్లు అందులో బిసి సబ్ కోటాకు కూడా ఆమోదం తెలపాలి

-బిసి మహిళ ఐక్యవేదిక తెలంగాణా రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఏ.పుష్పలత

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహిళలకు చట్ట సభల్లో 33% రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్ర కేబినెట్ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని బిసి మహిళ ఐక్యవేదిక తెలంగాణా రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఏ.పుష్ప లత పేర్కొన్నారు.భారత దేశ మహిళల తరుపున , మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మహిళల తరుపున ముక్యంగా బిసి మహిళల తరపున నరేంద్ర మోడీ గారికి , కేంద్ర మంత్రి వర్గానికి, ఏ.పుష్ప లత హృదయ పూర్వక కృతజ్ఞతలు తిలిపారు.కచ్చితంగా పార్లమెంట్ ఉభయ సభల్లో కూడా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందుతుందని ఆశిస్తున్నానన్నారు.

ఐతే .మహిళా బిల్లు అందులో బిసి సబ్ కోటాకు కూడా ఆమోదం తెలపాలని ఆమె డిమాండ్ చేసారు. మహిళా బిల్లు అందులో బిసి సబ్ కోటా లేకుండా ఆమోదం పొందుతే గత 20 సంవత్సరాలుగా బిసి మహిళా సంగాలు చేస్తున్నపోరాటానికి ఫలితం ఉండదని అన్నారు.

ఎందుకంటే మహిళా బిల్లు ఆమోదం పొందుతే మళ్లి అగ్రకులాల మహిళలే చట్టసబల్లోకి వెలుతారని, దేశ జనాబాలో60 శతం జనాబా ఉన్న బిసి లలో సగ బాగం ఉన్న మహిళలకు ప్రాదాన్యత లభించదని పేర్కొన్నారు.

ఎత్తి విషయాన్ని అన్ని రాజకేయ పార్టీలు దుర్తించాలని పుష్పాలత విజ్ఞప్తి చేసారు.కేవలం మహిళల ఓట్ల కోసం ఎజెండా పెట్టే రాజకీయాలు పార్టీలకు నిజంగా మహిళల కు సమ న్యాయం పట్ల చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టబోయ్ బిల్లు లో బిసి సం కోట కు బేషరతుగా మద్దతు ఇవ్వాలని పుష్పలత డిమాండ్ చేసారు.

హస్త కళాకారుల కోసం 'పిఎం విశ్వకర్మ' పథకం ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ న్యూఢిల్లీలోని ద్వారక ప్రాంతంలో 'భారత అంతర్జాతీయ సదస్సులు-ప్రదర్శనల కేంద్రం' (ఐఐసి) 'యశోభూమి' తొలిదశను జాతికి అంకితం చేశారు. ఈ కేంద్రంలో అద్భుతమైన సదస్సుల వేదిక, బహుళ ప్రదర్శనశాలలు, ఇతర అధునాతన సౌకర్యాలున్నాయి. మరోవైపు విశ్వకర్మ జయంతి సందర్భంగా సంప్రదాయ వృత్తి నిపుణులు, హస్తకళాకారుల కోసం 'ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం' కూడా ప్రధాని చేతులమీదుగా ప్రారంభమైంది. అలాగే 'పీఎం విశ్వకర్మ' లోగో, నినాదం, పోర్టల్‌ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక స్టాంపుల ఫలకం, ఉపకరణసమూహ కరదీపికలతోపాటు వీడియోను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా 18 మంది లబ్ధిదారులకు విశ్వకర్మ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ఈ కేంద్రం వద్దకు చేరుకోగానే 'గురు-శిష్య పరంపర.. ఆధునిక సాంకేతికత' ఇతివృత్తంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను తొలుత ప్రధాన మంత్రి తిలకించారు. అనంతరం 'యశోభూమి' త్రిమితీయ (3డి) నమూనాను ఆయన పరిశీలించారు. అంతకుముందు ద్వారక సెక్టార్ 21 నుంచి 'యశోభూమి ద్వారకా సెక్టార్ 25'వరకూ విస్తరించిన ఢిల్లీ విమానాశ్రయ మెట్రో మార్గాన్ని ప్రధాని ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల తర్వాత ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ- ముందుగా విశ్వకర్మ జయంతి నేపథ్యంలో ప్రధానమంత్రి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దీన్ని సంప్రదాయ వృత్తి నిపుణులు, హస్తకళాకారులకు అంకితమని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగాగల లక్షలాది మంది విశ్వకర్మలతో మమేమయ్యే అవకాశం లభించిందంటూ ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు రూపొందించిన ఉత్పత్తుల ప్రదర్శనను తిలకించడం, వారితో సంభాషించడం గొప్ప అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు. పౌరులు కూడా ఈ ప్రదర్శనను సందర్శించి, కళాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. లక్షలాది చేతివృత్తుల కళాకారులకు, వారి కుటుంబాలకు 'ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం' ఆశాకిరణం కాగలదని ప్రధానమంత్రి అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ సదస్సులు-ప్రదర్శనల కేంద్రం (ఐఐసిసి)- యశోభూమి గురించి మాట్లాడుతూ... ఈ అద్భుత కేంద్రం నిర్మించడంలో కీలకపాత్ర పోషించిన శ్రామికులు, విశ్వకర్మలను ప్రధాని ప్రశంసించారు. ఈ మేరకు ''దేశంలోని ప్రతి విశ్వకర్మకూ, ప్రతి కార్మికుడికీ ఈ 'యశోభూమి'ని అంకితం చేస్తున్నాను" అని వ్యాఖ్యానిం చారు. నేటి 'యశోభూమి'తో ముడిప డిన ప్రతి విశ్వకర్మతోపాటు వారి ఉత్పత్తులకు ప్రపంచంతో, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానంలో ఈ కేంద్రం శక్తిమంతమైన కూడలి కాగలదన్నారు. దేశపౌరుల దైనందిన జీవితాల్లో విశ్వకర్మల పాత్ర, ప్రాధాన్యం ఎంతో కీలకమని ప్రధాని అన్నారు. సాంకేతికంగా ప్రపంచం ఎంత ముందడుగు వేసినా, సమాజం లో వారి ప్రాముఖ్యం సదా కొనసాగుతుందని చెప్పారు. అందువల్ల విశ్వకర్మలను గుర్తించి, ఆదుకోవడం నేటి తక్షణావసరమని ఆయన స్పష్టం చేశారు.

''విశ్వకర్మల ఆత్మగౌరవ సముద్ధరణ, సామర్థ్య వికాసం, సౌభాగ్యం దిశగా వారికోసం కృషిచేసే భాగస్వామి రూపంలో ప్రభుత్వం నేడు ముందుకొచ్చింది'' అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. సంప్రదాయ వృత్తిని పుణులు, హస్తకళాకారుల సంబంధిత 18 రంగాల గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ మేరకు వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారుడు, శిల్పి, కుమ్మరి, చెప్పులు కుట్టేవారు, టైలర్లు, తాపీ మేస్త్రీలు, క్షురకులు, రజకులు తదితరులను రూ.13,000 కోట్లతో చేపడుతున్న 'పీఎం విశ్వకర్మ' పథకం కిందకు తెస్తామని ప్రకటించారు.

విదేశీ పర్యటనల సమయంలో చేతివృత్తులవారితో తన వ్యక్తిగత అనుభవాన్ని, చేతితో తయారుచేసిన ఉత్పత్తులకు పెరుగుతున్న గిరాకీని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద కంపెనీలు తమ తయారీ ఆర్డర్లను ఉప-తయారీదారులైన చిన్న పరిశ్రమలకు మళ్లిస్తున్నాయని తెలిపారు. "ఇటువంటి ఔట్‌సోర్సింగ్ పనులన్నీ మన విశ్వకర్మలకు అందుబాటులోకి రావాలి. ఆ విధంగా వారు అంతర్జాతీయ సరఫరా శ్రేణిలో భాగస్వాములు కావాలి. ఈ దిశగా మేం కృషి చేస్తున్నాం. అందుకోసమే ఈ పథకం ప్రవేశపెట్టాం. వారిని ఆధునిక యుగంలోకి మళ్లించడమే దీని లక్ష్యం'' అని ప్రధానమంత్రి వెల్లడించారు. అలాగే "విశ్వకర్మ మిత్రులకు కాలానుగుణ శిక్షణ, సాంకేతికత, సాధనాలు చాలా కీలకం" అని పేర్కొన్నారు. ఈ మేరకు నిపుణులైన చేతివృత్తుల వారు, హస్తకళాకారులకు శిక్షణ ఇచ్చేందుకు చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు.

ఈ శిక్షణ సమయంలో విశ్వకర్మ మిత్రులకు రోజువారీ భత్యం కింద రూ.500 ఇవ్వబడుతుందని ప్రధాని తెలిపారు. అలాగే ఆధునిక ఉపకరణాల కోసం రూ.15,000 విలువైన కొనుగోలు పత్రం అందజేసారని చెప్పారు. దీంతోపాటు వారు తయారుచేసే వస్తువులకు బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ అంశాల్లో ప్రభుత్వం చేయూతనిస్తుందని తెలిపారు. విశ్వకర్మలు తమ కొనుగోలు పత్రాలతో వస్తుసేవల పన్నుకింద నమోదైన దుకాణాల్లో... భారత్‌లో తయారైన ఉపకరణాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే వారికి హామీరహిత ఆర్థికసాయంపై వివరిస్తూ- 'ఏదైనా హామీ కావాలంటే మోదీయే పూచీకత్తు ఇస్తాడు' అంటూ వ్యాఖ్యానించారు. ఆ మేరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా స్వల్ప వడ్డీతో రూ.3 లక్షలదాకా రుణం లభిస్తుందని హామీ ఇచ్చారు.

"కేంద్ర ప్రభుత్వం అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యమిస్తోంది" అని ప్రధానమంత్రి గుర్తుచేశారు. ప్రతి జిల్లా నుంచి ఒక విశిష్ట ఉత్పత్తిని ప్రోత్సహించే 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' పథకాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలాగే 'పీఎం స్వానిధి' పథకం ద్వారా వీధి వ్యాపారులకు బ్యాంకులు తలుపులు తెరిచాయని, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ''తమనెవరూ పట్టించుకోవడం లేదనుకునే వారికి ఈ మోదీ అండగా ఉంటాడు" అని ప్రధాని ఉద్వేగంగా వ్యాఖ్యానించారు. సేవ చేయడానికి, గౌరవప్రద జీవితం అందించడానికి, సేవా ప్రదానం సజావుగా సాగేలా చూడటానికే తానున్నానని చెప్పారు. "ఇది మోదీ ఇస్తున్న హామీ" అని ఆయన నొక్కిచెప్పారు.

సాంకేతికత-సంప్రదాయాల సమ్మేళనం వైభవాన్ని జి-20 హస్తకళా ఉత్పత్తుల బజార్‌లో ప్రపంచం ప్రత్యక్షంగా చూసిందని ప్రధానమంత్రి అన్నారు. భారత్ సందర్శించిన ప్రముఖులకు ఇచ్చిన కానుకలలో మన విశ్వకర్మ మిత్రుల ఉత్పత్తులు ఉన్నాయని చెప్పారు. "స్థానికత కోసం స్వగళం కార్యక్రమాన్ని విస్తరింపజేసే బాధ్యత దేశమంతటిపైనా ఉంది" అని ఆయన అన్నారు. "మొదట మనం స్థానికత కోసం స్వగళం వినిపించాలి.. అటుపైన దాన్ని ప్రపంచవ్యాప్తం చేసే బాధ్యత స్వీకరించాలి" అని స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా నిర్వహించుకునే గణేశ చతుర్థి, ధన్‌తేరస్, దీపావళి తదితర పండుగల గురించి ప్రస్తావిస్తూ- ఈ సంతోష సమయాన ప్రతి పౌరుడూ స్థానిక ఉత్పత్తులను... ముఖ్యంగా విశ్వకర్మ మిత్రులు రూపొందించిన కళాకృతులను కొనుగోలు చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు.

"నేటి వికసిత భారతం ప్రతి రంగంలో తనదైన కొత్త గుర్తింపును సృష్టించుకుంటోంది'' అని ప్రధానమంత్రి గుర్తుచేశారు. ఈ మేరకు ఇటీవల భారత మండపం ప్రపంచవ్యాప్త చర్చనీయాంశం కాగా, ఇప్పుడు యశోభూమి ఆ వైభవాన్ని మరింతగా విస్తరింపజేసిందని పేర్కొన్నారు. "యశోభూమి సందేశం సుస్పష్టం.. ఇక్కడ నిర్వహించే ప్రతి కార్యక్రమానికీ విశ్వవ్యాప్త విజయం.. కీర్తి తథ్యం'' అని శ్రీ మోదీ నొక్కిచెప్పారు. ముఖ్యంగా భవిష్యత్ భారతాన్ని ఆవిష్కరించడంలో యశోభూమి కీలక మాధ్యమం కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశ రాజధానిలో రూపుదిద్దుకున్న ఈ కేంద్రం ఘనమైన భారత ఆర్థిక శక్తిని, వాణిజ్య సామర్థ్యాన్ని దీటుగా ప్రదర్శించగలదని ఆయన అన్నారు. అలాగే బహుళ రవాణా అనుసంధానం, 'పిఎం గతిశక్తి' రెండింటినీ ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఈ మేరకు మెట్రో టెర్మినల్ ప్రారంభోత్సవం, మెట్రో మార్గం ద్వారా ఈ కేంద్రానికి సంధానాన్ని ఉదాహరించారు. యశోభూమి పర్యావరణ వ్యవస్థ వినియోగదారుల ప్రయాణ, అనుసంధాన, బస, పర్యాటక అవసరాలన్నిటినీ తీర్చగలదని అని ఆయన నొక్కిచెప్పారు.అభివృద్ధి, ఉపాధి సంబంధిత కొత్త రంగాలు మారే కాలానికి అనుగుణంగా ఆవిర్భవిస్తున్నాయని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. మన దేశంలో నేటి సమాచార సాంకేతిక రంగం భారీ ప్రగతిని యాభై-అరవై ఏళ్ల కిందట ఎవరూ కనీసం ఊహించి ఉండరని ఆయన ఉద్ఘాటించారు. అలాగే 30-35 ఏళ్లకిందట సామాజిక మాధ్యమాలు కూడా ఊహల్లో లేనివేనని ప్రధాని అన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు సదస్సుల పర్యాటకం భవిష్యత్తును ప్రస్తావిస్తూ ఈ రంగంలో మన దేశానికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ మేరకు దీని విలువ రూ.25,000 కోట్లకుపైగా నమోదు కాగలదని భవిష్యవాణి వినిపించారు. సదస్సు పర్యాటకం కోసం వచ్చేవారు సాధారణ పర్యాటకులతో పోలిస్తే ఎక్కువగా ఖర్చుచేస్తారని పేర్కొన్నారు.

భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) ఏజెంట్లు,సిబ్బంది కోసం అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) ఏజెంట్లు,సిబ్బంది కోసం అమలు చేయనున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈరోజు ఆమోదం తెలిపింది. ఎల్ఐసి (ఏజెంట్) నిబంధనలు, 2017కు చేసిన సవరణలు, గ్రాట్యుటీ పరిమితి పెంపుదల, ఒకే విధమైన కుటుంబ పెన్షన్ రేటు లాంటి సంక్షేమ కార్యక్రమాలకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.

ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపిన సంక్షేమ కార్యక్రమాల వివరాలు:

-ఎల్ఐసీ ఏజెంట్ల గ్రాట్యుటీ పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం.దీనివల్ల ఏజెంట్ల పని తీరు మెరుగుఎ్ దుతుంది. ఏజెంట్లకు అందుతున్న ప్రయోజనాలు మరింత పెరుగుతాయి.

-తిరిగి నియమించబడిన ఏజెంట్లు పునరుద్ధరణ కమీషన్‌కు అర్హత పొందుతారు. ఈ చర్య వల్ల ఏజెంట్లకు ఆర్థిక స్థిరత్వం పెరుగుతుంది. ప్రస్తుతం, ఎల్ఐసి ఏజెంట్లు పాత ఏజెన్సీ కింద పూర్తి చేసిన ఏ వ్యాపారంపైనా పునరుద్ధరణ కమీషన్‌కు అర్హులు కారు.

-ఏజెంట్లకు టర్మ్ ఇన్సూరెన్సు రిమితి ప్రస్తుతం ఉన్న రూ. 3,000-10,000 రూపాయల నుంచి రూ. 25,000-1,50,000.లకు పెరుగుతుంది. టర్మ్ ఇన్సూరెన్స్ మెరుగుదల వల్ల మరణించిన ఏజెంట్ల కుటుంబాలకు గణనీయంగా ప్రయోజనం కలుగుతుంది. కుటుంబాలకు అందుతున్న సంక్షేమ ప్రయోజనాలు పెరుగుతాయి.

-ఎల్ఐసి ఉద్యోగుల కుటుంబాల సంక్షేమం కోసం ఏ30% ఏకరీతి రేటుతో కుటుంబ పెన్షన్.

ఎల్ఐసి అభివృద్ధిలో 13 లక్షలకు మించి ఏజెంట్లు , 1 లక్ష కంటే ఎక్కువ మంది సాధారణ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు. భారతదేశంలో బీమా వ్యాప్తిని మరింత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదించిన సంక్షేమ చర్యలు ఎజెంట్లు, సిబ్బందికి ప్రయోజనం కలిగిస్తాయి.

ఆర్టీసీ బస్సు బోల్తా.. 9మందికి గాయాలు

ప్రకాశం జిల్లా , సెప్టెంబర్ 19:ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం సమీపంలోని ఎలక చెట్టు వద్ద ప్రమాదవశాత్తు ఆర్టీసీ ఇంద్ర బస్సు బోల్తా పడింది. హైదరాబాద్ నుండి మార్కాపురం వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 9 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

గాయపడ్డ ప్రయాణికులను హుటాహుటిన 108లో యర్రగొండపాలెం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ జరిగిన తీరును పరిశీలించి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చేశారు. గాయపడిన క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు.

పెద్దశేష వాహనంపై మలయప్ప స్వామి

తిరుపతి, సెప్టెంబర్ 19: భువిపై వెలసిన కలియుగ వైకుంఠం తిరుమలలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజున మలయప్ప స్వామి వారు ఉభయదేవరులతో కలిసి పెద్దశేష వాహనంపై తిరువీధుల్లో విహరించారు.

పెద్ద శేషు అంటే ఆదిశేషువు. నాగులలో అత్యంత శ్రేష్ఠుడు ఆదిశేషువు. అందుకే అన్నమయ్య 'అదివో అల్లదివో శ్రీహరి వాసము పదివేల శేషుల పడగలమయము' అని కీర్తిస్తాడు. అల వైకుంఠములో ఆదిశేషునిపై శయనించే శ్రీమహావిష్ణువు బ్రహ్మోత్సవాల తొలిరోజున ఆ వాహనంపై విహరించడం విశేషం. పెద్ద శేషవాహనంపై ఉన్న మలయప్పస్వామిని వీక్షిస్తే పాపాలు తొలగిపోతాయని కోట్లాదిమంది భక్తుల ప్రగాఢ విశ్వాసం

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా కార్పొరేట్ తరహా వైద్యం

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా కార్పొరేట్ తరహా వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావుఅన్నారు. ఎంఎన్‌జే ఆసుపత్రిలో అధునాతన రోబోటిక్ సర్జికల్ సిస్టంతో పాటు లాప్రోస్కోపిక్ ఎక్విప్మెంట్‌ను హరీశ్ రావు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆసుపత్రిలో అధునాతన రోబోటిక్ సర్జికల్ సిస్టం (రూ.32 కోట్లు), లాప్రోస్కోపిక్ ఎక్విప్మెంట్ (రూ.50 లక్షలు) ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఎమ్ఎన్ జే ఆసుపత్రిలో 3 ఆపరేషన్ థియేటర్లు మాత్రమే ఉండేవని, అవి కూడా దాదాపుగా 60 సంవత్సరాలు క్రితం నిర్మించినవని, కొత్త వాటిని నిర్మించాలనే ఆలోచన గత ప్రభుత్వాలకు రాలేదని మంత్రి హరీశ్ వెల్లడించారు. అంతేకాదు ఓటి కాంప్లెక్స్ లో సరైన వసతులు లేవని, సరైన వెంటిలేషన్, సెంట్రల్ ఏసీ లేకపోవడం? ఇలా అనేక సమస్యలు ఉన్నాయని మంత్రి గుర్తు చేసారు.

ఎయిమ్స్‌కు సమానంగా

సీఎం కేసీఆర్ఎ మ్ఎన్ జే ఆసుపత్రి స్వరూపాన్ని మార్చేశారని, 8 అధునాతన రోబోటిక్ సహా ఎనిమిది మాడ్యులర్ థియేటర్లను ఇప్పటికే ప్రారంభించామని హరీశ్ తెలిపారు. రూ. 32 కోట్లతో రోబోటికల్ సర్జికల్ ఎక్విప్మెంట్ సమకూర్చుకున్నాం, పక్కనే మరో 350 పడకలతో కొత్త బ్లాక్ ప్రారంభించుకున్నామని మంత్రి చెప్పారు. మొత్తం 750 పడకల ఆసుపత్రిగా దేశంలో అతిపెద్ద కేన్సర్ ఆసుపత్రిగా రికార్డ్ నెలకొల్పిందని, మన ఎంఎన్ జే అందిస్తున్న సేవలు, ఢిల్లీలోని ఎయిమ్స్ ద్వారా అందిస్తున్న సేవలకు సమానమని మంత్రి వెల్లడించారు. అంతేకాదు దేశంలోనే తొలిసారి ఎం ఎన్ జే అధ్వర్యంలో ఆంకాలజీ స్పెషల్ నర్సింగ్ స్కూల్ త్వరలో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. జిల్లాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి మొబైల్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని, మారుమూల ప్రాంతాలకు సైతం మొబైల్ స్క్రీనింగ్ సేవలు చేరువ చేస్తున్నామని హరీశ్ చెప్పారు.

స్టేట్ కాన్సర్ సెంటర్‌గా

ఎంఎన్‌జీ ఆసుపత్రిని రూ. 120 కోట్లతో స్టేట్ కాన్సర్ సెంటర్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం నిమ్స్, ఎం ఎన్ జేలో ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా ఎముక మూలుగ మార్పిడి (బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్) శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని హరీశ్ వెల్లడించారు. ప్రైవేటులో 25 లక్షల ఖర్చు అయ్యే బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేశన్ చికిత్సను పూర్తి ఉచితంగా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాదుఅవసాన దశలో ఉన్నవారికి సేవలు అందించేందుకు ఉదేశించిన పాలియేటివ్ కేర్ సేవలను 33జిల్లాల్లో ఏర్పాటు చేసుకున్నామని హరీశ్ గుర్తు చేశారు.

కొత్త మండలంతో పరిపాలన చేరువ

-మండలం ఏర్పాటుతో మరింత అభివృద్ధి జరుగుతుంది

- రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి, సెప్టెంబర్ 19 (నేటినిజం ప్రతినిధి): తడ్కల్ కొత్త మండలం ఏర్పాటుతో ప్రజలకు పరిపాలన మరింత చేరువవుతుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు అన్నారు. నారాయణఖేడ్ డివిజన్ లోని తడ్కల్ ను మండలం గా ప్రకటించిన నేపథ్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు మంత్రి హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలం సాధించిన ఘనత స్థానిక శాసన

ఆహ్వానం

'అమ్మయాది' పెండెం ఫౌండేషన్

(సాహిత్య, సామాజిక, విద్య, కళా సేవాసంస్థ)

12వ వార్షికోత్సవం

ప్రముఖ సాహితీవేత్త, అగ్రేసర వక్త

తెలంగాణ రచయితల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు

డా॥ నాళేశ్వరం శంకరం గారికి

'అమ్మయాది' జీవన సాఫల్య పురస్కారం

మరియు

కవులకు, ఉపాధ్యాయులకు

పురస్కార ప్రదానం

వేదిక: రైతు వేదిక ప్రాంగణం, బ్రాహ్మణపల్లి

మం॥ గుండాల, జి॥ యాదాద్రి భువనగిరి

తేది: 24-09-2023 (ఆదివారం), ఉదయం 10.30 గం॥లకు

ఆహ్వానించువారు

పెండెం సత్యనారాయణ - లక్ష్మి దంపతులు

వ్యవస్థాపకులు, 'అమ్మయాది' పెండెం ఫౌండేషన్

బ్రాహ్మణపల్లి, మం॥ గుండాల

సెల్: 8247312054, 9704419008

మరియు

పెండెం రామచందర్, పెండెం పరంధాములు

పెండెం సుధర్న, మశ్చేందర్ - స్వరూప

ఈ కార్యక్రమంలో...

సభాధ్యక్షులు : శ్రీ పెండెం సత్యనారాయణ గారు
అధ్యక్షులు, అమ్మయాది పెండెం ఫౌండేషన్

ముఖ్య అతిథి : డా॥ నందిని సిధారెడ్డి గారు ప్రముఖ సాహితీవేత్త
తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు

గౌరవ అతిథి : డా॥ అందెశ్రీ గారు లోకకవి
ప్రముఖ సాహితీవేత్త

ఆత్మీయ అతిథులు : శ్రీ ఎం.డి. ఖలీల్ గారు
జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, యాదాద్రి భువనగిరి
శ్రీమతి బందారు సంధ్యా శ్రీనివాస్ గారు
సర్పంచ్, బ్రాహ్మణపల్లి
శ్రీమతి పాయిలి కవితా శ్రీనివాస్ గారు
ఎం.పి.టి.సి. సభ్యులు, బ్రాహ్మణపల్లి - సుద్దాల

కార్యక్రమ సమన్వయం : డా॥ పోరెడ్డి రంగయ్య గారు
అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ

పురస్కార గ్రహీతలు

జీవన సాఫల్య పురస్కార స్వీకర్త

డా॥ నాళేశ్వరం శంకరం

పాఠశాల నిర్వహణ - విద్యారంగం పురస్కార స్వీకర్త

శ్రీ బండిరాజుల శంకర్ గారు

వ్యవహర్త & ప్రధానాచార్య

శ్రీరామకృష్ణ విద్యాలయం, ఆలేరు

సాహిత్య పురస్కార స్వీకర్త

శ్రీ పెసరు లింగారెడ్డి గారు

కవి, రచయిత, వీరారెడ్డిపల్లి, తుర్కపల్లి మండలం

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార స్వీకర్త

శ్రీమతి పాశికంటి వెంకటరమణ గారు

ఉపాధ్యాయురాలు, చేర్యాల, సిద్దిపేట జిల్లా

సాహిత్య, సామాజిక సేవా పురస్కార స్వీకర్త

శ్రీ తొర్ర ఉప్పలయ్య గారు

ఉపాధ్యాయులు, ఆత్మకూరు (యం)

జీవన సాఫల్య పురస్కార స్వీకర్త - 2022

శ్రీరామోజు హరగోపాల్ గారు

అమ్మయాది పెండెం ఫౌండేషన్
జీవన సాఫల్య పురస్కార గ్రహీతలు

డా॥ సుద్దాల అశోక్ తేజ గారు
2014

డా॥ కూరెళ్ళ విఠలాచార్య గారు
2015

డా॥ తిరునగరి గారు
2016

డా॥ బింగంపల్లి రామచంద్ర గారు
2017

ఆచార్య మసన చెన్నప్ప గారు
2018

శ్రీ బైస దేవదాసు గారు
2019

నిపా వైరస్‌లోని బంగ్లాదేశ్ స్ట్రెయిన్ అత్యంత ప్రమాదకరం

-ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ కు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ రమణ్ గంగాఖేద్కర్

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేరళలో నిపా వైరస్ కలకలం రేపుతున్నది. ఆ రాష్ట్రంలో ఆరు నిపా కేసులు వెలుగుచూడగా అందులో ఇద్దరు ప్రాణాలు కోల్పో యారు. ఈ క్రమంలో నిపా వైరస్‌లో బంగ్లాదేశ్ స్ట్రెయిన్ చాలా ప్రమాదక రమని 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ కు చెందిన మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రమణ్ గంగాఖేద్కర్ చెప్పారు.బంగ్లాదేశ్ స్ట్రెయిన్ సోకిన ప్రతి 10 మందిలో 9 మంది మరణించే అవకాశం ఉందని రమణ్ తెలిపారు. ఈ స్ట్రెయిన్ ఊపిరితిత్తులపై తీవ్రంగా పనిచేసి ఊపిరాడకుండా చేస్తుందని, దాంతో మరణాల రేటు ఎక్కువగా ఉంటుందని ఆయన చెప్పారు. టాప్ ఎపిడమియాలజిస్ట్ అయిన ఖేద్కర్.. గత మూడు దశాబ్దాలుగా అంటు వ్యాధుల నిర్మూలన కోసం భారత్ చేస్తున్న పోరాటంలో కీలక పాత్ర పోషించారు.కాగా, కేరళలో విస్తరిస్తతున్నది నిపా వైరస్‌లోని బంగ్లాదేశ్ స్ట్రెయినేనని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జి ఈ నెల 13న ప్రకటించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఆరు కేసులు నమోదయ్యాయని, వారిలో ఇద్దరు మరణించారని ఆమె తెలిపారు. మిగతా నలుగురు చికిత్స పొందుతున్నారని చెప్పారు.

విద్యుత్ షాక్ తో మహిళ దుర్మరణం

అమరావతి, సెప్టెంబర్ 19:నెల్లూరు జిల్లా మనుబోలు మండలంలోని కాగితాల పూర్ క్రాస్ రోడ్ లో ఓ మహిళ విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ఈ సంఘటన అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికంగా హోటల్ నడుపుతున్న కంటే నాగేశ్వరావు భార్య కంటే రాజేశ్వరమ్మ (44) గ్రైండర్ వేస్తుండగా ఉన్నట్లుండి కరెంటు రావడంతో తీవ్రమైన కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే పడిపోయింది. ఆమెను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన డాక్టర్లు చనిపోయినట్లుగా ధృవీకరించారు.

ఎస్ఎంవీడీ నారాయణ హెల్త్‌కేర్ టీబీ ముక్త్ ఎక్స్‌ప్రెస్‌ను (చలో చలే టీబీ కో హరానే) జెండా ఊపి ప్రారంభించిన డా.జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:'టీబీ ముక్త్ భారత్' సాధించడానికి సమగ్ర వ్యూహంతో కూడిన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) అవసరం అని కేంద్ర శాస్త్ర ఉ సాంకేతికత శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డా.జితేంద్ర సింగ్ చెప్పారు. 2025 నాటికి టీబీ రహిత భారతదేశం ఆవిష్కృతం కావాలన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత స్ఫూర్తితో టీబీ ముక్త్ భారత్ ప్రచారాన్ని ఆవిష్కరించారు.

'ఛలో చలే టీబీ కో హరానే' నినాదంతో, ఉధంపూర్‌లో ఎస్ఎంవీడీ నారాయణ హెల్త్‌కేర్ టీబీ ముక్త్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి డా.జితేంద్ర సింగ్ ప్రారంభించారు.

2025 నాటికి టీబీని నిర్మూలించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచానికి నమూనాగా నిలుస్తాయని డా.జితేంద్ర సింగ్ చెప్పారు. ఇందుకోసం, జన్ భాగీదారి స్ఫూర్తితో టీబీ నిర్మూలనకు పౌరులు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

క్షయవ్యాధి వల్ల ఏర్పడే సామాజిక-ఆర్థిక ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని, 2025 నాటికి 'టీబీ ముక్త్ భారత్'కు భారత ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్షయవ్యాధి నిర్మూలన రూపంలో సమగ్ర ఆరోగ్య సంరక్షణ విధానంలో జీవసాంకేతికత పెద్ద పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి చెప్పారు.ప్రైవేట్ రంగంతో ఒప్పందాలు, క్రియాశీల కేసులను కనిపెట్టడం, ఆరోగ్య కేంద్రాల ద్వారా సేవల వికేంద్రీకరణ, పౌర సమాజాన్ని కలుపుకుపోవడం, ని-క్షయ్ పోషణ్ యోజన వంటి వ్యూహాలు భారతదేశ టీబీ నిర్వహణ ప్రయత్నాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని, రోగి-కేంద్రీకృతంగా మార్చాయని డా.జితేంద్ర సింగ్ వెల్లడించారు.

తాను దత్తత తీసుకున్న టీబీ రోగుల రోజువారీ అవసరాలను తీర్చే కిట్‌లను ఈ కార్యక్రమంలో డా.జితేంద్ర సింగ్ పంపిణీ చేశారు.

ఉధంపూర్ ఉప కమిషనర్ శ్రీ సలోని రాయ్, ఉధంపూర్ డీడీసీ చైర్మన్ శ్రీ లాల్ చంద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఢిల్లీ యూనివర్సిటీలో డిజిటల్ ఇండియా టాక్ షో కమ్ ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:సెప్టెంబర్ 18, 2023న ఢిల్లీ యూనివర్సిటీలో డిజిటల్ ఇండియా టాక్ షో కమ్ ఇంటరాక్టివ్ సెషన్ విజయవంతంగా నిర్వహించబడింది. రాబోయే 6 నెలల్లో ప్లాన్ చేసిన వర్క్‌షాప్‌ల శ్రేణిలో ఇది రెండవది. ఇది డిజిటల్ ఇండియా అవేర్‌నెస్ ప్రచారంలో భాగంగా నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ (ఎన్ఇజిడి), మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఇఐటివై) ద్వారా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, వర్సిటీ సిబ్బందితో పాటు యూనివర్సిటీకి చెందిన 500 మందికి పైగా హాజరయ్యారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం ఎన్ఇజిడి మరియు డియులకు చెందిన అధికారులు కీలక ప్రసంగాలు చేశారు.

ఎంఇఐటివై ఎన్ఇజిడి డైరెక్టర్ శ్రీ జె ఎల్ గుప్తా మాట్లాడుతూ డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ యొక్క లక్ష్యాలను మరియు దేశంలోని డిజిటల్ పరివర్తనను ఎలా తీసుకువస్తున్నాయో దాని యొక్క ముఖ్య కార్యక్రమాలు అలాగే దేశంలోని సుదూర ప్రాంతాలకు మరింత మెరుగ్గా చేరుకోవడంలో ఏ విధంగా సహాయపడుతున్నాయన్నదానిపై వివరించారు.

ఢిల్లీ యూనివర్శిటీ కంప్యూటర్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంజీవ్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు విశ్వవిద్యాలయాల మధ్య సహకారం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. అందరికీ ప్రయోజనాలను బాగా అర్థం చేసుకోవడానికి మరియు చొచ్చుకుపోయేలా చేసిందని తెలిపారు. డిజిలాకర్, నేషనల్ అకడమిక్ డిపాజిటరీ (ఎన్ఏడి) మరియు అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబిసి) వంటి కార్యక్రమాల కోసం ఎంఇఐటివైతో యూనివర్సిటీ కలిగి ఉన్న వివిధ సహకారాల గురించి కూడా ఆయన పంచుకున్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ (ఐఎల్ఎల్ఎల్) డైరెక్టర్ ప్రొ.సంజయ్ రాయ్ విద్యార్థుల జీవితాల్లో డిజిటలైజేషన్ ప్రయోజనాలు మరియు డిజిటల్ ప్రపంచంలో నైతికత యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడారు.ఐదు కీలక డిజిటల్ ఇండియా కార్యక్రమాలైన ఉమాంగ్, డిజిలాకర్, నేషనల్ అకడమిక్ డిపాజిటరీ - అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఎన్ఏడి-ఏబిసి), సైబర్ సెక్యూరిటీ, మైస్కీమ్ మరియు యూఎక్స్4జి వంటి అంశాలపై నిపుణులచే ఎంగేజింగ్ సెషన్‌లు నిర్వహించారు.వర్క్‌షాప్ యొక్క ముఖ్యాంశాలలో ఒకటి ఇంటరాక్టివ్ డిజిటల్ ఇండియా క్విజ్. ఇందులో ఐదు ప్రాజెక్ట్‌లకు సంబంధించిన బహుళ ఎంపిక ప్రశ్నలు అడిగారు; విద్యార్థులు మరియు డియు ప్రొఫెసర్లు ఇరువురు చాలా ఉత్సాహంతో క్విజ్‌లో పాల్గొన్నారు. మరియు విజేతలకు డిజిటల్ ఇండియా గూడీస్ మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

భారతదేశంలో ప్రాజెక్ట్ చీతా అమలుకు విజయవంతంగా ఏడాది పూర్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:సెప్టెంబరు 17, 2022న భారతదేశంలోని వన్యప్రాణుల సంరక్షణ రంగంలో పెద్ద ముందడుగు పడింది. భూమిపై ప్రపంచంలోనే అత్యంత వేగవంతంగా పరిగెట్టగలిగే జంతువు దేశం నుండి అంతరించిపోయిన సుమారు 75 సంవత్సరాల అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చింది. మొట్టమొదటి ఖండాంతర వన్యప్రాణుల మార్పిడిలో మరియు భారతదేశంలో వాటి ఆసియా ప్రత్యర్థులు అంతరించిపోయిన దశాబ్దాల తర్వాత నమీబియా నుండి ఎనిమిది ఆఫ్రికన్ చిరుతలు (అసినోనిక్స్ జుబాటస్ జుబాటస్) మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లోకి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ విడిచిపెట్టారు. తదనంతరం దక్షిణాఫ్రికా నుండి వచ్చిన మరో పన్నెండు చిరుతలు ఫిబ్రవరి, 2023లో కునో నేషనల్ పార్క్‌లో విడుదల చేయబడ్డాయి. నమీబియా, దక్షిణాఫ్రికా మరియు భారతదేశానికి చెందిన ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, వన్యప్రాణి జీవశాస్త్రవేత్తలు మరియు పశువైద్యులతో కూడిన నిపుణుల బృందం ఖచ్చితమైన పర్యవేక్షణలో మొత్తం ప్రాజెక్ట్ అమలు చేయబడింది.

స్వల్పకాలిక విజయాన్ని అంచనా వేయడానికి యాక్షన్ ప్లాన్‌లో ఇవ్వబడిన పై 6 ప్రమాణాలలో ప్రాజెక్ట్ ఇప్పటికే నాలుగు ప్రమాణాలకు అనుగుణంగా ఉంది: అవి- ప్రవేశపెట్టిన చిరుతల్లో 50% మనుగడ, వాటి పరిధుల ఏర్పాటు, కునోలో పిల్లల పుట్టుక మరియు స్థానిక కమ్యూనిటీలు నేరుగా చిరుత ట్రాకర్ల భాగస్వామ్యం ద్వారా మరియు పరోక్షంగా కునో పరిసర ప్రాంతాల్లో భూమి విలువను పెంచడం ద్వారా ఈ ప్రాజెక్ట్ ఆదాయాన్ని అందించింది.గతంలో పర్యావరణపరంగా జరిగిన తప్పును సరిదిద్దడానికి నమీబియా మరియు దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి వాయుమార్గం ద్వారా ఒక అడవి నుండి మరో అడవికి చిరుతలను మార్చడం అనేది ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ప్రయత్నం జరిగింది. సాధారణంగా ఖండాంతర సుదూర చిరుతలకు సహజంగానే మరణాల ప్రమాదం ఉంది. అయితే నమీబియా నుండి వచ్చిన 8 చిరుతలు మరియు దక్షిణాఫ్రికా నుండి 12 చిరుతలు ఎటువంటి మరణాలు లేకుండా విజయవంతంగా కునో నేషనల్ పార్క్‌కి తరలించబడ్డాయి.

వీటిలో చాలా చిరుతలు భారతీయ పరిస్థితులకు అలవాటు పడుతున్నాయి. అలాగే వేటాడటం, ప్రకృతి దృశ్యాన్ని అన్వేషించడం, వాటిని అవి రక్షించుకోవడం, చిరుతపులులు ఉ హైనా వంటి ఇతర మాంసాహారుల నుండి తప్పించుకోవడం, సొంత ప్రాంతాన్ని ఏర్పరచుకోవడం, అంతర్గత తగాదాలు, కోర్ట్‌షిప్ మరియు సంభోగం వంటి సాధారణ లక్షణాలను చూపుతున్నాయి.

ఓ ఆడ చిరుత 75 ఏళ్ల తర్వాత భారత గడ్డపై పిల్లలకు జన్మనిచ్చింది. జీవించి ఉన్న ఒక పిల్లకు ఇప్పుడు 6 నెలల వయస్సు ఉంది అధి సాధారణ ఎదుగుదల సరళిని చూపుతోంది. వేట, ఉచ్చు, ప్రమాదం, విషప్రయోగం, ప్రతీకార హత్య వంటి అసహజ కారణాల వల్ల ఇప్పటివరకు ఏ చిరుత కూడా చనిపోలేదు. స్థానిక గ్రామాల నుండి వచ్చిన భారీ మద్దతు కారణంగా ఇది సాధ్యమైంది.

ప్రాజెక్ట్ చిరుత స్థానిక కమ్యూనిటీని సమీకరించింది మరియు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి ద్వారా వారికి జీవనోపాధిని కల్పించింది. దీర్ఘకాలిక ప్రాజెక్ట్ అయినందున దక్షిణాఫ్రికా/నమీబియా/ఇతర ఆఫ్రికన్ దేశాల నుండి ఏటా 12-14 చిరుతలను రాబోయే 5 సంవత్సరాలకు మరియు ఆ తర్వాత అవసరమైనప్పుడు తీసుకురావాలని ప్రణాళిక చేయబడింది.

గాంధీ సాగర్ వన్యప్రాణుల అభయారణ్యం మరియు నౌరదేహి వన్యప్రాణుల అభయారణ్యంలో చిరుతలను పరిచయం చేయడానికి ఇతర ప్రత్యామ్నాయ ప్రదేశాలు సిద్ధం చేయబడుతున్నాయి. గాంధీ సాగర్ డబ్ల్యూఎల్ఎస్‌లో క్వారంటైన్ మరియు అక్లిమటైజేషన్ ఎన్‌క్లోజర్‌లు నిర్మాణంలో ఉన్నాయి మరియు సంవత్సరం చివరి నాటికి సైట్ సిద్ధంగా ఉంటుందని భావిస్తున్నారు. సైట్ యొక్క మూల్యాంకనం తర్వాత చిరుతల తదుపరి బ్యాచ్ గాంధీ సాగర్ డబ్ల్యూఎల్ఎస్ వద్ద తీసుకురావడానికి ప్రణాళిక చేయబడుతుంది. చిరుత కేంద్రం, చిరుత పరిశోధన కేంద్రం, ఇంటర్‌ప్రెటేషన్ సెంటర్, చిరుత నిర్వహణ శిక్షణ కేంద్రం మరియు చిరుత సఫారీల సంరక్షణ పెంపకం వంటివి ప్రణాళిక చేయబడ్డాయి.

రెండు నమీబియా ఆడ చిరుతలు అడవి మూలాన్ని కలిగి ఉంటాయి. కానీ అవి బందిఖానాలో పెంచబడ్డాయి. చేసిన ప్రయత్నాల కారణంగా అవి తిరిగి సాధారణ స్వభావాన్ని చూపుతున్నాయి. మరికొంత పరిశీలన మరియు పర్యవేక్షణ తర్వాత వాటిని అడవిలో విడుదల చేయవచ్చు.

ఇది సవాలుతో కూడిన ప్రాజెక్ట్ మరియు ప్రారంభ సూచనలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. చిరుతల పున:ప్రవేశం దేశంలోని పొడి గడ్డి భూముల పరిరక్షణకు చాలా అవసరమైన దృష్టిని తీసుకువస్తుంది మరియు స్థానిక సమాజాలకు ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యొక్క విజయం ప్రపంచవ్యాప్తంగా రీవైల్డ్ కార్యక్రమాలకు అవకాశాలను తెరుస్తుంది. ఖండాంతర ప్రయత్నాల ద్వారా కోల్పోయిన జాతులను తిరిగి ప్రవేశపెట్టే కొన్ని ప్రాజెక్టులలో ఇది ఒక ప్రత్యేకమైన ప్రయత్నంగా నిలుస్తుంది.

భారతదేశంలో చిరుత ప్రాజెక్ట్ విజయవంతంగా అమలు చేయబడి ఏడాది పూర్తయిన సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లోని సేసాయిపురా ఫారెస్ట్ కాంప్లెక్స్‌లో ఈరోజు ఒక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ మరియు అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంఒఈఎఫ్‌సిసి),ఎన్‌టిసిఏ మరియు మధ్యప్రదేశ్ అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభంలో ప్రముఖులు వాక్ త్రూ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు మరియు చిరుత మిత్రలతో సంభాషించారు. గత ఏడాది కాలంలో చిరుత సంరక్షణ కోసం అవగాహన ప్రచారాలు, రక్షణ మరియు గూఢచార సేకరణలో వారు చేసిన ప్రశంసనీయ ప్రయత్నాలకు వారిని మరింత ప్రోత్సహించారు. ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఏడిజి (పిటిడపిఈ) మరియు ఎన్‌టిసిఏ ఎంఎస్ డాక్టర్ ఎస్.పి. యాదవ్ తన స్వాగత ప్రసంగంలో అతిథులందరినీ స్వాగతించారు. గత సంవత్సరంలో ప్రాజెక్ట్ చిరుతపై వివరణాత్మక సమీకరణను అందించారు. భారతదేశం యొక్క విజయవంతమైన పులుల సంరక్షణ కోసం అవలంబించిన ఉత్తమ అభ్యాసాల నుండి ఎలా మెరుగు చూపి ప్రాజెక్ట్ చిరుతలను అమలు చేశారనే దాని గురించి ఆయన వివరించారు. భారత ప్రభుత్వం ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్‌ని విజయవంతంగా అమలు చేసిన తర్వాత ప్రాజెక్ట్ చీతా పొందే ప్రయోజనాల గురించి ఆయన ప్రస్తావించారు. ప్రాజెక్ట్ చీతా ఒక సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు వాటాదారులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

ప్రాజెక్ట్ చిరుత విజయవంతమైన అమలుపై వార్షిక నివేదికను విడుదల చేశారు. సిఎస్ఆర్ కార్యక్రమాల కింద హీరో మోటోకార్ప్స్ చిరుతలను పర్యవేక్షించడానికి కునోలో ఫ్రంట్‌లైన్ సిబ్బందికి అందజేసిన మోటార్‌సైకిళ్లను జెండా ఊపి ప్రారంభించారు. గత ఏడాది కాలంలో ప్రాజెక్ట్ చిరుత సాధించిన విజయాలపై ఒక షార్ట్ ఫిల్మ్ ప్రదర్శించబడింది.

అనంతరం మధ్యప్రదేశ్ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి(అటవీ) మరియు పిసిసిఎఫ్‌ఉ హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్సెస్ మాట్లాడుతూ కునో నేషనల్ పార్క్‌లో చిరుతలు మరియు ఇతర వన్యప్రాణుల పర్యవేక్షణ, సంఘర్షణల నిర్వహణ, జీవనోపాధి అవకాశాలు మరియు సమాజ నిశ్చితార్థం మరింత సహనాన్ని పెంపొందించడం కోసం వారు గత ఏడాది కాలంలో ప్రాజెక్ట్ చిరుత సాధించిన విజయాల గురించి వివరించారు. చిరుత జనాభా తమ భూభాగాలను స్థాపించే వరకు సమీప భవిష్యత్తులో ప్రాజెక్ట్ ఎదుర్కొనే కష్టమైన సవాళ్లను కూడా వారు హైలైట్ చేశారు.

డి జి ఎఫ్ ఎస్ ఎన్, ఎంఒఈఎఫ్‌సిసి శ్రీ సి.పి.గోయల్ తన ప్రధాన ప్రసంగంలో సమతుల్యతను పునరుద్ధరించడానికి, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి మరియు మన పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడానికి మరియు స్థిరమైన భవిష్యత్తుకు మన నిబద్ధతకు నిదర్శనంగా ప్రాజెక్ట్ చిరుత గురించి ఉద్ఘాటించారు. భారతదేశంలో చిరుత ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం కోసం నమీబియా మరియు దక్షిణాఫ్రికా ప్రభుత్వాలతో చేసిన సహకారాన్ని ఆయన అభినందించారు. మన ప్రధానమంత్రి జన్ భగీదారి మంత్రాన్ని, మిషన్ లైఫ్ సారాంశాన్ని, జీ20 ప్రెసిడెన్సీ ఆఫ్ ఇండియా కింద. మన ధరిత్రిని గౌరవించే మరియు పోషించే జీవనశైలిని అవలంబించడంలో వన్యప్రాణులు మరియు స్థానిక సమాజాలు రెండింటికీ విజయవంతమైన పరిస్థితిగా ప్రాజెక్ట్ చిరుతలను కూడా ఆయన నొక్కిచెప్పారు.

ప్రాజెక్ట్ చిరుత మొదటి సంవత్సరానికి సెట్ చేయబడిన బెంచ్ మార్క్ ఉ ప్రమాణాలను చాలా వరకు సాధించింది మరియు సరైన మార్గంలో ఉంది. ప్రాజెక్ట్ విజయవంతంగా అమలు చేయడంలో సహాయపడే గొప్ప అభ్యాసం ఇప్పటివరకు ఉంది. వాటాదారులు మరియు భాగస్వాములందరికీ మధ్యప్రదేశ్ పిసిసిఎఫ్ (వైల్డ్‌లైఫ్) ఉ సిడబ్ల్యూఎల్‌డబ్ల్యూ ధన్యవాదాలు తెలియజేసింది.

ముదిరాజ్ జాతి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బాయింపల్లి వినోద్ కుమార్

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పోల్కం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బాయింపల్లి వినోద్ కుమార్ ను ఆయన ఆఫీసులో కలిసి ముదిరాజ్ జాతి సమస్యలపై చర్చించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ గారు రాబోవు జనరల్ ఎలక్షన్లో ముదిరాజ్ జాతికి ఎమ్మెల్యే స్థానాల కేటాయింపు పై చర్చించడం జరిగింది. దీనికి వైస్ చైర్మన్ స్పందిస్తూ ముదిరాజ్ జాతికి జరిగినది అన్యాయమని ప్రభుత్వం గ్రహించింది. ఈ యొక్క సమస్యను నేను కూడా రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ గారికి తెలియజేస్తాను. అదేవిధంగా ముదిరాజ్ జాతిని కొంత మేలు జరిగే విధంగా ఈ యొక్క ప్రభుత్వం ప్రయత్నం చేసింది అందులో భాగంగానే చెరువుల్లో చాప పిల్లలను ఉచితంగా వేయడం మోటార్ వెహికల్స్ ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ మత్స్య కార్మికులకు అందించడం ఈ ప్రభుత్వం చేయడం జరిగింది. ఎమ్మెల్యే స్థానాలు కేటాయించడంలో ప్రభుత్వానికి నా ద్వారా తెలియజేస్తానని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా పొల్కం లక్ష్మీనారాయణ ముదిరాజు మాట్లాడుతూ అవకాశం ఇస్తే సుమారు పది ఎమ్మెల్యే స్థానాలు ముదిరాజులు గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని వైస్ చైర్మన్ గారికి తెలియజేయడం జరిగింది. దీనిపైన వైస్ చైర్మన్ గారు స్పందిస్తూ త్వరలోనే మనం అందరం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, మీ యొక్క బృందాన్ని కేసీఆర్ గారి దగ్గరికి తీసుకెళ్లి వారి సమక్షంలోనే సమస్యకు పరిష్కారమయ్యే విధంగా కొంతమందికైనా ఎమ్మెల్యే సీట్లు ఇప్పించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ,జేఏసీ అడ్వైజర్ .జగన్మోహన్ ముదిరాజు , వైస్ చైర్మన్ పి సుధాకర్ ముదిరాజ్ ,, గుండు నరసింహ ముదిరాజు , ,లక్ష్మణ్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

అండమాన్ & నికోబార్ కమాండ్‌ను సందర్శించిన రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:అండమాన్,ఉ నికోబార్ దీవులకు తన రెండు రోజుల పర్యటనలో భాగంగా రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ అండమాన్ ఉ నికోబర్ కమాండ్ (ఎఎన్‌సి) కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన పర్యటన 18 సెప్టెంబర్ 2023న ముగిసింది. కేంద్ర కార్యాలయ పర్యటనలో భాగంగా రక్షణ శాఖ సహాయ మంత్రి ఎఎన్‌సి కమాండర్ ఇన్ చీఫ్ ఎయిర్ మార్షల్ సాజు బాలకృష్ణన్‌తో సమగ్ర సంభాషణలు, కార్యనిర్వహణకు సంబంధించిన చర్చలు కూడా జరిగాయి. తన పర్యటన సందర్భంగా, శ్రీ అజయ్ భట్ అనేకమందితో సంభాషించడం అన్నది ఈ సుందరమైన ద్వీపకల్పపు వ్యూహాత్మక ప్రాముఖ్యతను సూచిస్తుంది.

ఐఎన్ఎస్ ఉత్కర్ష్‌లో సంకల్ప స్మారక వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పించడం ద్వారా రక్షణశాఖ సహాయ మంత్రి తన పర్యటనను ప్రారంభించారు. అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ అడ్మిరల్ డికె జోషి (రిటైర్డ్)తో రాజ్‌నివాస్‌లో గౌరవపూర్వకంగా సమావేశం అయ్యారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు అంతర్జాతీయ గుర్తింపు..

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ కు అంతర్జాతీయ గుర్తింపు, ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డు వచ్చింది. అత్యుత్తమ విద్యా విధానాల ద్వారా విద్యార్థులకు నాణ్యత విద్య అందిస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ పద్ధతులను చాలా స్ఫూర్తిదాయకంగా అమలు పరుస్తున్నామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నట వి.నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ కు అమెరికాలోని సూయార్క్ లో గ్రీన్ మెంటర్ అవార్డ్స్ వారు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డు అందజేయడం పట్ల పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులతో విద్యనందిస్తూ, విద్యా విధానాలను విజయవంతంగా అమలు పరుస్తూ సమాజానికి ప్రమాణికంగా నిలుస్తూ పరిరక్షణకు చేయూతనిస్తూ అగ్రగామిగా కొనసాగుతున్నదని చెప్పారు. పాఠశాలలో అందిస్తున్న ప్రతి వసతి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నదని చెప్పారు. ప్రతి అంశాన్ని చక్కగా బోధిస్తూ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ఉత్తమంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నామని తెలిపారు. పాఠశాల వార్షిక ప్రణాళికలో భాగంగా అపార అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణత్య విద్యతో పాటు సర్వతోముఖాభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నామని, సత్ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు.

గత 33 సంవ్సరాలుగా విద్యార్థులకు అనుసరిస్తున్న బోధన పద్ధతులను, ఆదర్శనీయంగా కొనసాగిస్తున్న బోధనను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా మార్గదర్శకంగా నిలుస్తూ చక్కటి సంచలనాత్మక ఫలితాలను సాధిస్తున్నదని చెప్పారు. ఇటీవల కాలంలో అమెరికాలోని సూయ్యార్క్ నిర్వహించినటువంటి అంతర్జాతీయ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ వారి సమావేశంలో భాగంగా నిర్వహింపబడిన అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో అతిరథమహారథులు, ప్రఖ్యాత వ్యక్తుల చేతుల మీదుగా పాఠశాల అవలంభిస్తున్న పలు విద్యా విధానాలను ప్రశంసిస్తూ అవార్డును ప్రధానం చేశారు.

ఈ అవార్డు రావడం ద్వారా విద్యాసంస్థల బాధ్యత మరింత రెట్టింపు అయినదని ప్రతిష్టాత్మక అవార్డు రావడం వల్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ అవార్డు రావడానికి ఎల్లప్పుడూ చేయూతనిస్తూ ఉత్సాహపరుస్తున్న తల్లిదండ్రులకు, తరగతి గదుల్లో అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సిబ్బందికి, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. అవార్డు రావడంతో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తెలంగాణ ఖ్యాతిని రెట్టింపు చేశారని, భారతదేశ విద్యా విధానానికి వన్నె తెచ్చారని పలువురు విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

దేశవ్యాప్తంగా విద్యార్థుల కోసం 6467 స్టాండర్డ్ క్లబ్‌లను ఏర్పాటు చేసిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: దేశవ్యాప్తంగా పాఠశాలలు మరియు కళాశాలల్లో 6467 స్టాండర్డ్ క్లబ్‌లను ఏర్పాటు చేసినట్లు జాతీయ స్థాయిలో ప్రమాణాల అమలు కోసం కృషి చేస్తున్న బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బిఐఎస్) ప్రకటించింది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే అంశంలో ప్రమాణాల ప్రాముఖ్యతపై యువతకి అవగాహన పెంపొందించే లక్ష్యంతో స్టాండర్డ్ క్లబ్‌లను ఏర్పాటు చేసినట్టు బిఐఎస్ పేర్కొంది.

"బలమైన, శక్తివంతమైన, చైతన్యవంతమైన భారతదేశం నిర్మాణంలో పిల్లలు వాస్తుశిల్పులు గా ఉంటారు. భారతదేశ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా పాఠశాలలు,కళాశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. యువ మనస్సులలో నాణ్యత, ప్రమాణాలు, శాస్త్రీయ అంశాల పట్ల అవగాహన కల్పించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చి దిద్దడం లక్ష్యంగా ''స్టాండర్డ్స్ క్లబ్‌లు'' ఏర్పాటు అవుతాయి.వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి సాధించడానికి నాణ్యత పట్ల స్పృహ, ప్రామాణీకరణ సూత్రాల అవగాహన కీలక అంశాలుగా ఉంటాయి. స్టాండర్డ్స్ క్లబ్‌ల ద్వారా నాణ్యత, ప్రమాణాలు, ప్రామాణీకరణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి సమాజాభివృద్ధికి అవసరమైన వనరులను అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతుంది." అని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ తెలియజేసింది.

2021లో స్టాండర్డ్స్ క్లబ్‌లను ఏర్పాటు చేయడానికి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రణాళిక సిద్ధం చేసింది. దేశవ్యాప్తంగా 6,467 పాఠశాలలు, కళాశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్‌లను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఏర్పాటు చేసింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఏర్పాటు చేసిన స్టాండర్డ్స్ క్లబ్‌లలో సైన్స్ నేపథ్యం గల 1.7 లక్షల మందికి పైగా విద్యార్థులు సభ్యులుగా ఉన్నారు బిఐఎస్ ద్వారా ప్రత్యేక శిక్షణ పొందిన సంబంధిత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. పాఠశాల స్థాయిలో 5,562 స్టాండర్డ్స్ క్లబ్‌లు, కళాశాల స్థాయిలో 905 క్లబ్‌లు, ఇంజినీరింగ్ కాలేజీల్లో 384 క్లబ్‌లు ఏర్పాటు అయి పనిచేస్తున్నాయి.

" యువ ప్రతిభావంతులకు నాణ్యత, ప్రామాణీకరణ రంగాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందించే విధంగా క్లబ్బులు ఏర్పాటు అయ్యాయి. విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు క్లబ్బులు వివిధ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఈ కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఆయా పాఠశాల/కళాశాల ద్వారా బిఐఎస్ అందిస్తోంది. స్టాండర్డ్ క్లబ్‌ల నిర్వాహకులకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి, విద్యార్థుల సభ్యుల ల్యాబ్‌లు, పరిశ్రమ విభాగాలను సందర్శించి క్షేత్ర స్థాయిలో అవగాహన పొందేలా చూసేందుకు సందర్శన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు" అని బిఐఎస్ ఒక ప్రకటనలో పేర్కొంది.

"ప్రాక్టికల్ లెర్నింగ్ ప్రాముఖ్యతను గుర్తించిన బిఐఎస్ ఆర్థిక సహాయాన్ని మరింత ఎక్కువ చేసింది. . స్టాండర్డ్స్ క్లబ్‌లు కలిగిన ఉన్నత, హయ్యర్ సెకండరీ అర్హత గల ప్రభుత్వ పాఠశాలలు గరిష్టంగా వన్-టైమ్ లాబొరేటరీ గ్రాంటుగా 50,000/- పొందుతాయి. సైన్స్ ల్యాబ్‌లను అప్‌గ్రేడ్ చేయడానికి అత్యాధునిక ల్యాబ్ పరికరాల ఏర్పాటుకు ఈ గ్రాంటు ఉపయోగపడుతుంది" అని బిఐఎస్ వివరించింది.

"అభ్యాస వాతావరణం ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా జరిగేలా చూసేందుకు బిఐఎస్ 1,00,000 రూపాయల వరకుఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. స్టాండర్డ్స్ క్లబ్‌లు ఏర్పాటైన ప్రభుత్వ సంస్థలలో 'ప్రామాణిక తరగతి గది'ని అభివృద్ధి చేయడానికి ఈ నిధులు సహకరిస్తాయి. ఈ కార్యక్రమం కింద పాఠశాలలోని ఒక గదిలో స్మార్ట్ టీవీలు, ఆడియో వీడియో సిస్టమ్‌లు, సరైన వెలుతురు, గోడలను అలంకరించడం మొదలైన ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తారు. పునరుద్ధరించబడుతుంది. భవిష్యత్తు నాయకుల పెరుగుదలను పెంపొందించడానికి, ఉత్సుకత కలిగించడానికి ఆవిష్కరణల పట్ల ఆకర్షితులు అయ్యే విధంగా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి అని బిఐఎస్ పేర్కొంది.

"నాణ్యత ప్రమాణాల అమలుకు కృషి చేస్తున్న బిఐఎస్ యువతకు నాణ్యత, ప్రమాణాల పట్ల అవగాహన పెంపొందించి నవ భారతదేశం నిర్మాణానికి సహకారం అందిస్తోంది. దూరదృష్టితో బిఐఎస్ అమలు చేస్తున్న కార్యక్రమాలు నాణ్యత, ప్రమాణాలను ప్రోత్సహించడమే కాకుండా బాధ్యతాయుతమైన, నాణ్యతపై స్పృహ కలిగిన పౌరులుగా మారడానికి యువ తరానికి అవకాశం కల్పిస్తుంది." అని బిఐఎస్ వివరించింది.

మహిళా బిల్లు చారిత్రాత్మకమైనది: స్వాగతించిన లోక్ సత్తాపార్టీ.

-అన్ని పార్టీలు కలిసి రావాలని విజ్ఞప్తి

-సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జనాభాలో సగభాగం వున్న మహిళల ప్రాతినిధ్యం చట్ట సభలలో ఇన్నాళ్లు లేకపోవడం ప్రజాస్వామ్యానికి మాతృ దేశంగా చెప్పుకొనే మనదేశంలో పెద్దలోటు. జాతీయ బి.జే.పి. ప్రభుత్వం సాహసోపేతంగా ఈరోజు పార్లమెంట్ ఉభయ సభలలో మహిళలకు చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రవేశ పెట్టిన "నారీ శక్తి వందన" మహిళా బిల్లు చారిత్రాత్మకమైనదని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు స్వాగతించారు. చట్ట సభలలో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే భూస్వామ్య పెత్తందారీ పోకడలు పోయి సేవా ధోరణి అలవడుతుంది అని ఆయన అన్నారు. అంతే కాకుండా నిత్యావసరాలు, విద్య, ఆరోగ్యం, మహిళల భద్రత, ఉపాధి వంటి అంశాలపై ప్రభుత్వ ఆలోచనలు మారుతాయని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు గత కొన్ని దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురై అటక ఎక్కిన విషయం అందరికి తెలుసని ఇకనైనా దేశంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీలు మద్దతు తెలియజేయాలని అన్నిపార్టీలకు లోక్ సత్తాపార్టీ పక్షాన తుమ్మనపల్లి విజ్ఞప్తి చేశారు. సమాజంలోని ఆయా సామాజిక వర్గాల జనాభా ప్రాతపదికన సామాజిక న్యాయం పాటించేలా చట్టంలోనే నియమ నిభందనలు రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు.

మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

జనగామ , సెప్టెంబర్ 19: బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది.

సీఎం కేసీఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.

తాజాగా జిల్లాలోని కొడకండ్ల మండలం ఎంసీ తండాకు చెందిన పలువురు యువకులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్ పార్టీకి స్వచ్ఛంద మద్దతు వెల్లువలా కొనసాగుతూనే ఉంది. కాగా, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌ను బలపరుస్తూ.. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి ఎర్రబెల్లికి పాలకుర్తి, కొడకండ్ల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్వర్యంలో మంత్రిని కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు.

మద్దతు తెలిపిన వారిలో వల్లపు శ్రీను, మట్టే అంజయ్య, ఈదుల వెంకన్న, తదితర భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు వివరాల పరిశీలన

– పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన

–కలెక్టర్ తో కలిసి పోలింగ్ కేంద్రాల సందర్శన

-అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి :ఎలక్ట్రోల్ పరిశీలకులు, డాక్టర్ క్రిస్టినా జెడ్.చోంగ్తు .

మెదక్, సెప్టెంబర్ 19:(నేటినిజం ప్రతినిధి):తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి అని జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు (ఎలక్ట్రోరల్ అబ్జర్వర్) రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , డాక్టర్ క్రిస్టినా జెడ్.చోంగ్తు అన్నారు. నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని రెడ్డి పల్లి ఉన్నత పాఠశాల , మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని దాయారం పోలింగ్ కేంద్రాలను సందర్శించారు . అనంతరం మంగళవారం మెదక్ కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఎస్ ఎస్ ఆర్ -2 స్వీప్ కార్యక్రమాలలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు , జెండర్ రేషియో,ఖచిఆ ఓటర్ నమోదు పై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన జరిగిన సమీక్ష లో ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులు బిఎల్వోలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు. ఎలక్ట్రోల్ పరిశీలకులు డాక్టర్ క్రిస్టినా జెడ్.చోంగ్తు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఓటర్ నమోదు కోసం వచ్చిన దరఖాస్తులు అన్ని వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. జాబితా రూపకల్పనలో అన్ని రాజకీయ పార్టీల నాయ కుల సహకారం తీసుకొని తప్పులు లేని జాబితా రూపొ ందించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఓటరు జాబితా రూపొందించే సమయంలో తప్పులు లేకుండా ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని తప్పులు లేని జాబితా రూపొందించడానికి బిఎల్వోలు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రిటర్నింగ్ అధికారులు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు ప్రత్యేక శిబిరాలు ద్వారా నూతన ఓటరు నమోదు కోసం ఫారం 6 ద్వారా వచ్చిన దరఖాస్తులు ,సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే జాబితాలో ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో. 18-19 వయసుగల కొత్త ఓటర్ల తమ పేర్లు జాబితాలో ఉన్నాయో, లేవో, ఓటర్ హెల్పైన్ ఆన్లైన్ ద్వారా యువతరం తమ ఓట్లను పరిశీలించుకునేలా , ఈ ఆర్ వో లు, ఏ ఈ ఆర్ వో లు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. జెండర్ రేషియో ప్రకారం మహిళా ఓటర్ల నమోదు జరిగిందో లేదో చూడాలన్నారు. జెండర్ రేషియో లో,పిడబ్ల్యుడి ఓటర్లు కు ప్రాధాన్యం ఇవ్వాలని, అన్నారు. ప్రత్యేక శిబిరాలు, ఇతరాత్ర కార్యక్రమాల సందర్భంగా నేరుగా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్ లోడ్ చేసి, క్షేత్రస్థాయి పరిశీలనను వెంట, వెంట పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎండి నయీమ్ ఎజెఐ, ఎండి గౌస్ ఖురేషీ. టిఆర్ఎస్, ఎండి అష్జల్ టిడిపి ,ఏ మల్లేశం సిపిఐ (ఎం), గడ్డం శ్రీనివాస్ బిజెపి, ఇస్రత్ ఆలీ ఏఐఎంఐఎం , ఖలీక్ సిపిఐ తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ జిల్లాలో విషాదం.. ఇంకుడుగుంతలో పడి బాలుడి మృతి

కరీంనగర్, సెప్టెంబర్ 19: ఇంకుడుగుంతలో పడి మూడేండ్ల బాలుడు మృతి చెందిన ఘటన కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం యస్వాడ గ్రామంలో చోటుచేసుకున్నది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గువ్వ సంధ్య, తిరుపతి దంపతుల కొడుకు సాజన్(3) మంగళవారం ఉదయం ఇంటిబయట ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇంటికి ఎదురుగా గ్రామ పంచాయతీ వద్ద ఉన్న పబ్లిక్ వాటర్ ఇంకుడుగుంతలో పడ్డాడు.

సాజన్ కనిపించకపోయేసరికి తల్లిదండ్రులు స్థానికుల ఇండ్లల్లో వెతికారు. అనుమానం వచ్చి ఇంకుడుగుంతలో వెతకగా, ఆచూకీ లభించింది. వెంటనే పైకి తీసి గన్నేరువరం దవాఖానకు తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సాజన్ మృతితో కుటుంబ సభ్యులు, తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

ఘనంగా మొదలైన గోల్డెన్ టైగర్స్ యూత్ గణేష్ నవరాత్రోత్సవ వేడుకలు

– నిత్య అన్నదాన సేవలు....ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 21 వ వార్డులోని వేణుగోపాలస్వామి వీధి లోని గోల్డెన్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను 5 వ వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం ఏకదంతుని విగ్రహాన్ని పీఠమెక్కించారు. ఈ సందర్భంగా గోల్డెన్ టైగర్స్ యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ నవరాత్రోత్సవాలు ముగిసేవరకు గోల్డెన్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతి రోజు అన్నదాన సేవలను నిర్వహిస్తామని,భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని తరించాలని కోరారు. గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున సామూహిక కుంకుమ పూజ మరియు సోమవారం రోజున మహా లింగార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు గోల్డెన్ టైగర్స్ యూత్ క్లబ్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమం లో సభ్యులు గడ్డం వర్ధన్, నల్లూరి గణేష్, కొండ శివ, శ్రీరామోజు మనికాంత్, నామాల రాహుల్, సామంతో అనిక్, నేరెళ్ల కౌశిక్, నేరెళ్ల రిషి, రాచకొండ శివ, నాగుల సాత్విక్, పొలాస విరాట్ లు వున్నారు.

వేములవాడ(1) బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సాగరం వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): మంగళవారంవేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాగరం వెంకటస్వామికి వేములవాడ (1) బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నియమించడం జరిగింది ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రానున్న ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సహాయ శక్తుల కృషి చేస్తానని వారన్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు దాటిన ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని వారన్నారు ప్రతి ఒక్కరు ఆలోచించి ఈసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి మీ వంతు సహకారం చేయాలని వారు కోరారు నా నియామకానికి సహకరించినటువంటి కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు

అభివృద్ధికే మా ఓటు..మంత్రి వేములకు మద్దతుగా ముస్లింల ఏకగ్రీవ తీర్మానం

హైదరాబాద్, సెప్టెంబర్ 19: బీఆర్ఎస్ మద్దతుల వెల్లువ కొనసాగుతూనే ఉంది. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌కు తమ మద్దతు తెలుపుతున్నారు. అభివృద్ధిని చేసిన పార్టీనే ఆదరిస్తామని ముందుకొస్తూ మూకుమ్మడిగా తీర్మానాలు చేస్తూ బీఆర్ఎస్‌కు బాసటగా నిలుస్తున్నారు.ఇందులో భాగంగాని జావహాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన మైనార్టీ (ముస్లిం మదీన) కమిటీకి చెందిన 33 కుటుంబాలు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ఉంటామంటూ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. నియోజక వర్గంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి వైపు మా ఓటు అంటూ తీర్మానం చేసి పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులకు అందజేశారు.

క్రీడాకారునికి ఆర్థిక సహాయం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం పరిధిలోని భీమారం మండలం లింగంపేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మల కళ్యాణ్ క్రీడల్లో రాణించి తెలంగాణ క్రికెట్ అకాడమీ సభ్యునిగా ఎంపికయ్యాడు. ఈ నెల 25 తేదీ నుంచి 31 వరకు ఢిల్లీ,గోవాలో జరిగే క్రికెట్ మ్యాచ్ ఆడటానికి వెళ్తున్న నేపథ్యంలో తెలంగాణా యువ చైతన్య ఫౌండేషన్ పీఆర్వో రాకేష్ మంగళ వారం రూ.5,500 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సాయి,శివరాం పాల్గొన్నారు.

అజ్మీర తండాలో నేడు ఉచిత శుద్ధ జల కేంద్రం ప్రారంభం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలం అజ్మీర తండాలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శుద్ధ జల కేంద్రాన్ని నేడు బుధవారం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యపై సర్పంచ్ విస్లవత్ విద్యా ప్రవీణ్, గ్రామ ప్రజలు డాక్టర్ చెన్నమనేని వికాస్ దృష్టికి తీసుకెళ్లగా, వారి అభ్యర్థనకు స్పందించి, ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ఉచిత మంచి నీటి శుద్ధ జల కేంద్రంని డాక్టర్ వికాస్ గ్రామానికి విరాళంగా అందజేశారు.

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రేపు మెగా జాబ్ మేళా : మంత్రి ఎర్రబెల్లి

జనగామ , సెప్టెంబర్ 19: జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు రేపు(20-09-2023) నియోజకవర్గ కేంద్రం, బృందావన్ గార్డెన్స్‌లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా విజయవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాలో సుమారు 80 కంపెనీలు పాల్గొంటాయాని 13 వేల ఉద్యోగాల భర్తీ కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి ఆపైన చదువుకున్న విద్యార్థులు, ఎలాంటి విద్యార్హతలు అవసరం లేకు ండా కూడా కొన్ని జాబ్స్ కల్పిస్తున్నామని, సంబంధిత సర్టిఫికెట్లతో వచ్చి జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఎర్రబెల్లి కోరారు.

వరదలో కొట్టుకుపోయిన కారు.. ఇద్దరిని రక్షించిన ఎస్‌డీఆర్ఎఫ్..!

హైదరాబాద్, సెప్టెంబర్ 19: ఒడిశా జగత్‌సింగ్‌పూర్‌లో భారీ వర్షాలకు వరద పోటెత్తుతున్నది. రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. రోడ్డుపై వెళ్తున్న కారును ఒక్కసారిగా వరదలో చిక్కుకుపోయింది.

అందులో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. ప్రాణాలను కాపాడుకునేందు ఒకరు చెట్టెక్కగా.. మరొకరుపై కారుపైనే కూర్చొని.. అటువైపుగా వచ్చిన వారిని సహాయం చేయాలని వేడుకున్నారు. సమాచారం అందుకున్న ఒడిశా స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ పోర్స్ సిబ్బంది.. వరదలో చిక్కుకుపోయిన ఇద్దరిని ప్రాణాలతో రక్షించారు. జగత్‌పూర్ సింగ్ జిల్లా ధిర్నాకియాకు చెందిన రష్మీ రంజన్ ప్స్వెన్, కేంద్రపారా జిల్లా పట్కురా గ్రామానికి చెందిన ప్రశాంత్ మొహంతి ఇద్దరు రహ్మా -ఖోసల్‌పూర్ రహదారిపై వెళుతున్నారు.

ఈ క్రమంలో అకస్మాత్తుగా మహానదిలో నీటిమట్టం భారీగా పెరిగింది. ఆ తర్వాత నీరు రోడ్డుపైకి చేరింది. నీటిలో కారు కొట్టుకుపోయి ఓ చెట్టు వద్ద తట్టుకొని ఆగిపోయింది. కారులో ఉన్న ఇద్దరు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు మొదట కారు టాప్‌పైకి చేరుకున్నారు. నీటి ఉధృతి ఎక్కువ కావడంతో కారు చిక్కుకున్న చెట్టును ఎక్కారు. ఇందులోనే ఒకరు సాహసం చేసి కారుపైనే కూర్చొని అక్కడ సమీపంలోని వంతెనగుండా వెళ్తున్న వారిని చూసి కేకలు వేశారు. దీంతో వారు అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరిన సిబ్బంది రెండుగంటల పాటు శ్రమించి కారులో చిక్కుకున్న వారిని కాపాడారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.